Issued on 21—6—1963.

9 SEP 196

Volume I
No. 2

20th February, 1963
(Wednesday)
1st Phalgun, 1884 S.E.

Andhra Pradesh Legislative Assembly Debates

OFFICIAL REPORT

CONTENTS

Oral Answers to Questions	...	111—155
Business of the House	...	155—
Papers Laid on the Table :		
Amendments to the Rules made under the Andhra Pradesh Irrigation (Levy of Betterment Contribution) Act, 1955	...	155—156
Amendments to the Andhra Inams (Assessment) Rules, 1955	...	156—
Amendments to Rules made under Section 69 (1) of the Andhra Pradesh Panchayat Samithis and Zilla Parishads Act, 1959.	...	156—
Presentation of the Report of the Regional Committee on the Andhra Pradesh State Co-operative Bank (Formation) Bill, 1962	...	156—
Government Bills :		
The Andhra Pradesh Ijara and Kowli Land Cancellation of Irregular Pattas and Abolition of Concessional Assessment (Amendment) Bill, 1962 (Passed)	...	157—165
The Indian Treasure Trove (Andhra Pradesh Amendment) Bill, 1962 (Passed)	...	165—180
Presentation of the Annual Financial Statement (Budget) for the year 1963—64	...	[illegible]—206
Appendix	...	[illegible]

Printed By the [illegible]

THE
ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES.
OFFICIAL REPORT

Fifteenth day of the Second Session of the
Andhra Pradesh Legislative Assembly

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Wednesday, the 20th February, 1963.

The House met at Half Past Eight of the Clock.

(*Mr. Speaker in the Chair*)

ORAL ANSWERS TO QUESTIONS

Free Education to the Children of the Village Officials.

1063—

* 2093 *Q.—Sri P. Rajagopal Naidu* (*Put by Sri Ramachandra Rao, Desapande*) (*Narayankhed*):—Will the hon. Minister for Revenue be pleased to state:

whether it is a fact that the sons and daughters of village officials and servants are given free education up to S.S.L.C. as recommended by the Village Officers' Enquiry Committee set up in 1957?

The Minister for Revenue (*Sri N. RamachandraReddy*) :—

No, Sir. But they are given full fee concession upto III Form (present VIII standard) and half-fee concession from IV Form (present IX standard) upto S.S.L.C. (Present XI standard), as in the case of the children of N. G. Os even from prior to 1957.

శ్రీ యస్. వేమయ్య (బుచ్చిరెడ్డిపాలెం) :— వారికి full free concession ఎస్. ఎస్. ఎల్. సి వరకు ఇవ్వటానికి ఆలోచిస్తారా ?

శ్రీ యస్. రామచంద్రారెడ్డి:— 57లో Village Officers Enquiry Committee చేసిన రికమెండేషన్సలో అది ఉండెను. అంతకుపూర్వమే వారికి తర్డ్ ఫారమ్వరకు free concession ఉన్నందువల్ల, ఆ రికమెండేషన్ను ప్రభుత్వం ఒప్పుకోలేదు,

Houses to Village Officials.

1064—

* 2094 Q.— *Sri P. Rajagopal Naidu* (*Put by Sri Ramachandra Rao Desapande*):—Will the hon. Minister for Revenue be pleased to state:

(a) whether there is any proposal before the Government to construct houses to village officers at the headquarters of every taluk or sub taluk; and

(b) if so, when?

Sri N. Ramachandra Reddy:—

(a) No, Sir.

(b) Does not arise.

శ్రీ యస్. వేమయ్య :— కొంతమంది విలేజ్ ఆఫీసర్స్ వారి గ్రామాలలో ఉండటానికి ఇళ్లులేక ప్రక్క గ్రామాలలో నివసిస్తున్నవారు ఉన్నారు. విలేజ్ ఆఫీసర్స్‌లో పేదవారుకూడ ఉన్నారు. కాబట్టి వారు తమ గ్రామాలలో ఉండటానికి ఉచితంగా కాకపోయినా, కొంత లోన్ అయినా ఇచ్చి ఇళ్లు కట్టుకొనే సౌకర్యం కలుగజేస్తారా ?

శ్రీ యన్. రామచంద్రారెడ్డి:— ఆవిధంగా చేసే ప్రశ్నలేదు. అయితే విలేజ్ ఆఫీసర్స్ తాలుకా హెడ్‌క్వార్టర్స్‌కు సబ్ తాలూకా హెడ్‌క్వార్టర్సుకు జమాబంది సమయంలోగాని, ఇతర ప్రభుత్వ కార్యకలాపాల నిమిత్తంగాని వచ్చినపుడు వారు ఉండటానికి సమిష్టిగా ఆ హెడ్‌క్వార్టర్స్‌లో నివాసగృహం నిర్మించాలని, అందుకు పదివేల రూపాయలు విలేజ్ ఆఫీసర్ కంట్రిబ్యూట్ చేస్తామని పదివేల రూపాయలు ప్రభుత్వం ఇవ్వాలని, 20 వేల రూపాయలతో భవనం అందుకు నిర్మించాలనే ఉద్దేశ్యం ఇదివరకు ఉండెను. అయితే తర్వాత సుప్రీమ్‌కోర్టు జడ్జిమెంట్ వచ్చింది. అందులో విలేజ్ ఆఫీసర్స్ వారసత్వపు హక్కును రికగ్నయిజ్ చేయలేదు. ఆ పరిస్థితుల్లో విలేజ్ ఆఫీసర్స్ తమ అభిప్రాయాన్ని మార్చుకొన్నారు.

శ్రీ యస్. వేమయ్య :— ప్రభుత్వం తిరిగి విలేజ్ ఆఫీసర్స్‌తో ఆలోచించి, వారినుండి సగం డబ్బు కంట్రిబ్యూషన్ తీసుకొని, సగం ప్రభుత్వం భరించి జమాబంది సమయంలో, ఇతర ప్రభుత్వ పనులపై వచ్చే విలేజ్ ఆఫీసర్స్

ఉండటానికి తాలూకా హెడ్‌క్వార్టర్స్‌లో, సబ్ తాలూకా హెడ్‌క్వార్టర్స్‌లో వసతిగృహము నిర్మించటానికి పథకం ఆలోచిస్తారా ?

శ్రీ యన్. రామచంద్రారెడ్డి :— వారసత్వపు హక్కు ఉన్నప్పటికీ, లేనప్పటికీ, తాము 10 లక్షలు కంట్రిబ్యూట్ చేస్తామని విలేజ్ ఆఫీసర్స్ సంఘం వారు ప్రభుత్వానికి వ్రాస్తే, ప్రభుత్వం కొంత డబ్బువేసి వారికొరకు తాలూకా హెడ్‌క్వార్టర్స్‌లో ఎకామిడేషన్ సౌకర్యాలు కల్పించే విషయం సానుభూతితో ఆలోచిస్తుంది.

శ్రీ కె. యల్. నరసింహారావు (ఎల్లందు) :— వారసత్వపు హక్కు ఉన్నా లేకపోయినా—విలేజ్ ఆఫీసర్స్ జమాబందికొరకో, ఇతర ప్రభుత్వ కార్యకలాపాలకొరకో తరచు తాలూకా, సబ్ తాలూకా హెడ్‌క్వార్టర్సుకు వెళ్ళక తప్పదు. వెళ్లినపుడల్లా వారు ఏ హోటల్‌లోనో, ఇల్లు అద్దెకు తీసుకొనో ఉండటం మనం వారికిచ్చే జీతభత్యాల దృష్ట్యా సాధ్యంకాదు. కాబట్టి మనమే వారు ఉండటానికి వసతి సౌకర్యాలు కల్పించటము న్యాయము, ధర్మము. కనుక ఆ విషయంలో వారు కంట్రిబ్యూట్ చేస్తారా ? చేయరా ? అన్నది చూడకుండా ప్రభుత్వమే ట్రావెలర్స్ బంగళామాదిరి ఒక బిల్డింగ్ తాలూకా సబ్ తాలూకా హెడ్‌క్వార్టర్స్‌లో వారు ఉండటానికి కట్టే ఏర్పాటు చేస్తారా ?

శ్రీ యన్. రామచంద్రారెడ్డి:— వారసత్వపు హక్కు ఉన్నా లేకపోయినా, ఇవాళ ఉద్యోగంలో ఉన్న విలేజ్ ఆఫీసర్స్‌గాని రేపు రాబోయే విలేజ్ ఆఫీసర్స్‌గాని తాలూకా హెడ్‌క్వార్టర్స్‌కు,సబ్ తాలూకా హెడ్‌క్వార్టర్స్‌కువస్తూనే ఉంటారు కాబట్టి వారికి ఎకామడేషన్ సౌకర్యాలు కల్గించవలసిందనే మాట కూడ వాస్తవమే. అయితే ఇప్పుడు ఉద్యోగంలో ఉన్న విలేజ్ ఆఫీసర్స్ ఇదివరకు పదివేల రూపాయలు కంట్రిబ్యూట్ చేస్తామన్నారు. కాని, వారు సుప్రీమ్‌కోర్టు జడ్జిమెంట్ రాగానే తమ అభిప్రాయం మార్చుకొన్నారు. హెరిడిటరీసిస్టమ్ తీసివేసినతర్వాత మేమెందుకు బిల్డింగ్ కట్టించాలి అని వారు భావించినట్లు కనుపిస్తున్నది. ఏమైనా ప్రభుత్వం—వారి సమస్యలకు సంబంధించిన ఉన్నితన్ కమిటీ రిపోర్టును గురించి ఆలోచిస్తున్నది.

శ్రీ ఎ. రామచంద్రారెడ్డి (భువనగిరి) :— గ్రామాధికారులు తాలుకా హెడ్‌క్వార్టర్స్‌కు వచ్చినపుడు ఉండటానికి స్థలంలేక చాలా ఇబ్బంది పడుతున్నా

రనేది మంత్రిగారుకూడ అంగీకరిస్తున్నారు. గ్రామాధికారులు 10 వేల రూపా యలిస్తే, ప్రభుత్వం 10 వేల రూపాయలు ఇవ్వటానికి సిద్ధంగా ఉన్నదన్నారు. ఈ మధ్య వారి స్కేలు కొంత పెంచారు కాబట్టి వారి వేతనాలలో ఒకటి రెండు పర్సెంట్ ప్రభుత్వం కట్ చేసి, ప్రతి తాలూకా హెడ్ క్వార్టర్స్‌లో వారుండ టానికి వసతి గృహం కట్టటానికి ప్రభుత్వం పూనుకొంటుందా ?

శ్రీ యన్. రామచంద్రా రెడ్డి:— వారి వేతనాలు తక్కువ ఉన్నవని-- వారికి కొంత ఇంటీరమ్ రిలీఫ్ ఇవ్వటం జరిగింది. ఏమైనా—De novo examination has to be made.

శ్రీ ఎ. సర్వేశ్వరరావు (ఏలూరు) :— తాలూకా హెడ్ క్వార్టర్స్‌లో ఉన్న ట్రావెలర్స్ బంగాళాలో రిజర్వేషన్‌కు ఒక ప్రెయారిటీ లిస్టు ఉంటుంది. మంత్రులకొరకు, ఎం. పి లకొరకు. ఎం.ఎల్. ఏల కొరకు, ఎం.ఎల్. సిల కొరకు అని యీ విధ గా ప్రెయారిటీ లిస్టు ఉంటుంది. గ్రామాధికారులుకూడ ట్రావె లర్స్ బంగాళాలో ఉండటానికి వారికి రిజర్వేషన్‌లో టాప్ ప్రెయారిటీ ఇస్తారా ?

శ్రీ యన్. రామచంద్రా రెడ్డి:— ప్రెయారిటీ విలేజ్ ఆఫీసర్స్‌కు ఇవ్వ టానికి ఎంతవరకు సాధ్యమవుతుందో నాకు తెలియదు.

శ్రీ డి. వెంకయ్య (మధిర):—అధ్యక్షా, అసలే ఆఫీసర్స్ విలేజి వారస పత్వహక్కుపోయిందని నిస్పృహతో ఉన్నారుకాబట్టి వారినుండి కంట్రిబ్యూషన్ ఆశించకుండా ప్రభుత్వమే తాలూకా హెడ్ క్వార్టర్స్‌లో వారికొరకు వసతిగృహం కట్టించటానికి ప్రయత్నిస్తుందా ?

శ్రీ యన్.రామచంద్రా రెడ్డి :—ఆదే ప్రశ్న గౌ.సభ్యులు అడుగుతున్నారు. మొత్తం ఉన్నితన్ కమిటీవారి రిపోర్టు ప్రభుత్వ ఆలోచనలో ఉంది. గౌరవ సభ్యులు చేసిన సూచనలుకూడ ప్రభుత్వం ఆలోచన చేస్తుంది.

శ్రీ కె. రామచంద్రా రెడ్డి (రామన్నపేట) :— వతందార్ల వారసత్వపు హక్కు ఎప్పుడు రద్దు కాబోతోంది ?

శ్రీ యన్. రామచంద్రా రెడ్డి:— సుప్రీమ్‌కోర్టు జడ్జిమెంట్ 59 లోనే వచ్చింది.

శ్రీ తెన్నేటి విశ్వనాథం (మాడుగుల) :— విలేజ్ ఆఫీసర్స్ ఆర్థిక పరిస్థితి దృష్ట్యా, వారినుండి కంట్రిబ్యూషన్ కోరితే వారికి ఇబ్బంది కలుగుతుంది కాబట్టి గవర్నమెంటే డబ్బుఖర్చుపెట్టి వారికి వసతి సౌకర్యాలు కలుగచేస్తే బాగుంటుంది. ఎన్. జి. ఓస్‌కు, గెజిటెడ్ ఆఫీసర్సుకు వసతిగృహాలున్నాయి. మంత్రులకు సర్క్యూట్ హౌసెస్ ఉన్నవి. విలేజ్ ఆఫీసర్స్ పెద్దవారు— మనకు వెన్నముకలాంటివారుకదా. వారు తాలూకా హెడ్‌క్వార్టర్స్‌కు వచ్చినపుడు ఉండటానికి ప్రభుత్వమే వసతిగృహం కట్టించి ఇవ్వకూడదా ?

శ్రీ యస్. రామచంద్రారెడ్డి:— మొత్తం రిపోర్టు పరిశీలనలో ఉంది. గౌరవ సభ్యుల సూచనలుకూడ ఆలోచిస్తామని మనవిచేశాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (సత్తెనపల్లి):— గవర్నమెంటే వారికొరకు ఒక రెస్ట్ హవుస్‌కట్టి వారినుండి రోజుకు 0 8-0 వసూలుచేస్తే సరిపోతుంది. ఉన్నితన్ కమిటీ రిపోర్టు ఎప్పుడు బయటకు వస్తుంది ? ప్రభుత్వ ఆలోచన ఎప్పటికి పూర్తవుతుంది ?

శ్రీ యస్. రామచంద్రారెడ్డి :— ఆ రిపోర్టు ప్రభుత్వం ఆలోచిస్తున్నదని ఇదివరకే నేను మనవిచేశాను. ఎమర్జెన్సీ వచ్చింది గనుక, దానిని తాత్కాలికంగా డిఫర్ చేశామని మనవిచేశాను.

శ్రీ వి. సత్యనారాయణ (పెనుగొండ) :— మనం అడిగిన కంట్రిబ్యూషన్ విలేజ్ ఆఫీసర్స్ రైతుల దగ్గరనుండి వసూలుచేసి ఇస్తారనే సంగతి ప్రభుత్వం గమనించిందా ?

శ్రీ యస్. రామచంద్రారెడ్డి:— వారెక్కడనుండి ఇస్తారో మనమే ఆలోచించుకొని చెబితే ఎట్లా ?

శ్రీ మహమ్మద్ తహశీల్ :— గ్రామాధికారులు తాలూకా హెడ్ క్వార్టర్స్‌కు వెళ్ళేటప్పుడు వారొక పంచాయతీ తరఫున వెడతారు కాబట్టి వారికేమీ డబ్బు ఖర్చుకాదని నాఉద్దేశ్యము. కనుక యీ పరిస్థితిలో వారికొరకు వసతిగృహం కట్టవలసిన అవసరం లేదని ప్రభుత్వం భావిస్తుందా ?

శ్రీ యస్. రామచంద్రారెడ్డి :—అవి గౌరవసభ్యుల ఉద్దేశ్యముకాని ప్రభుత్వ ఉద్దేశ్యముకాదు.

శ్రీ టి. కె. ఆర్. శర్మ (కర్నూలు) :— కర్నూలు పట్టణంలో ఒక బిల్డింగ్ ఉంది. అది ఇదివరకు కాంగ్రెస్ ఆఫీసు ఉన్నటువంటి స్థలము. ఆ బిల్డింగ్ తమకు ఇస్తే నెలకు ఇంత అని కలెక్టర్ నిర్ణయించిన మొత్తం ఇస్తామని అక్కడి విలేజ్ ఆఫీసర్స్ జిల్లా కలెక్టర్‌ను అడిగారు. కాని అక్కడి జిల్లాకలెక్టర్ అందుకుఏమీ చర్యలు తీసుకోలేదు. అటువంటి దాని విషయంలో అయినా, ప్రభుత్వంవారు సహాకరిస్తారా ?

శ్రీ యస్. రామచంద్రారెడ్డి:— ఇ తవరకు అది నా దృష్టికి రాలేదు. నేను చూస్తాను.

శ్రీ యస్. వేమయ్య:— తాలూకా హెడ్‌క్వార్టర్స్‌లో అక్కడక్కడ చౌల్ట్రీలు ఉన్నవి. అవి చాలా శిథిలావస్థలో ఉన్నవి. అవి పంచాయితీల హేండోవర్ చేసి బాగుచేయించి విలేజ్ ఆఫీసర్స్‌కు వసతి సౌకర్యం కలుగజేస్తారా ? కొన్నిచోట్ల తాలూకా కచేరికి అనుకొని ఖాళీగా గవర్నమెంట్ సైట్స్ ఉంటాయి. అవి ఉచితంగా విలేజ్ ఆఫీసర్స్‌కు ఇస్తే, వారు వసతిగృహం కట్టుకోటానికి వీలుంటుంది.

శ్రీ యస్. రామచంద్రారెడ్డి: — అన్ని విషయాలు సాకల్యంగా ఆలోచిస్తాము. వారి టి. ఎ ; డి. ఎ ; జీతం వగైరాలన్నీ ఆలోచించినపుడు, వారి వసతి విషయంకూడా ఆలోచించబడుతుంది.

శ్రీ బి. హెచ్. నాగభూషణరావు (వరంగల్) :—వరంగల్‌లో ఒక choultry ఉన్నది. దానిని 30 ఏళ్ళనుంచి గ్రామాధికారులు ఉపయోగించుకుంటూ ఉండేవారు. ఈ మధ్యనే choultry కాదని ఒక వ్యక్తికి యిచ్చేశారు. గ్రామకరణాలందరు కలసి ఒక building కట్టుకున్నారు. దానిమీద 10 వేల రూపాయలు ఖర్చు పెట్టారు. వాళ్ళదగ్గర డబ్బులేక అది పూర్తి కాలేదు. అటువంటి building ను ప్రభుత్వం పూర్తి చేసి వాళ్ళకు సౌకర్యం కలగజేస్తుందా ?

శ్రీ యస్. రామచంద్రారెడ్డి :—ఆ building title వారికి ఉంటే వారికి యిచ్చి ఉండవచ్చు. అటువంటప్పుడు ఆ buildingను వీరికి యివ్వటానికి ఎట్లా సాధ్యం అవుతుంది ? ఇదివరకు ప్రభుత్వ స్వాధీనంలో ఉన్నట్లయితే ప్రభుత్వమే దానిని repair చేయించడానికి చర్యలు తీసుకొంటూ ఉండేది. కాని ఆ building వేరే వారికి ఉంటే దాని ననుసరించి వారికి యిచ్చిఉంటారు.

శ్రీ బి. హెచ్. నాగభూషణరావు :— అది కాదు. ఇంకో building గ్రామాధికారు లందరు కలిసి కట్టుకున్నారు, Finances లేక సగంలోనే ఆగి పోయింది. సగం పెట్టినట్లయితే తక్కినది ప్రభుత్వ పెడుతుందని అంటున్నారు కాబట్టి తక్కినది పూర్తి చేయ గలుగుతారా అని అడుగుతున్నాను.

శ్రీ యన్. రామచంద్రారెడ్డి :—ఇవన్నీ బాగానే ఉన్నాయి. కాని emergencyలో buildingsకు ఈ విధంగా డబ్బు ఖర్చు పెట్టటం అంత భావ్యంగా ఉండదేమోనని మనవి చేస్తున్నాను.

Increase of Pay Scales of the Village Officials.

1065—

* 2406 *Q.—Sri G. C. Kondaiah (Put by Sri Vavilala Gopalakrishnayya)*:—Will the hon. Minister for Revenue be pleased to state.

(a) whether there is any proposal before the Government at present to increase the pay scales of village officials like V.Ms.,Karnams, Vetti, talari, etc., and

(b) whether there is any representation pending with the Government ?

Sri N. Ramachandra Reddy :—

(a) and (b): The answer is in the affirmative, but in view of the present state of Emergency, the mater will have to wait for some time.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—ఇదివరకు ఉన్నటువంటి assessmentకు యిప్పటికి చాల తేడా ఉన్నది. Load of workగాని character of work గాని చాల మార్పులు వచ్చినాయి. Cost of living పెరిగింది. ఇటు వంటి పరిస్థితిలో పని చేయాలంటె వారికి కొంత అయినా డబ్బు ఎక్కువ యివ్వాలి. ఏమీ ఎక్కువ చేయకుండా emergencyలో ఏమి ఆలోచిస్తాము అంటే వాళ్ళ కుటుంబాలకు కూడా emergency వచ్చింది. అందుచేత ఇది ఏమైనా ప్రభుత్వం ఆలోచిస్తుందా?

శ్రీ యన్. రామచంద్రారెడ్డి:—ఆలోచన చేయటం జరిగింది. ఉన్నితన్ కమిటీ వారుచేసిన recommendations కంటె ఎక్కువ interim relief యిచ్చినసందర్భాలు ఉన్నాయి.

శ్రీ యన్. వేమయ్య :—గ్రామాధి కారుల జీతాలవిషయం ఆలోచనలో ఉన్నదని, emergencyవల్ల నిలిపినామని మంత్రిగారు అన్నారు. కాని ఎంత

యివ్వాలని ఆలోచించింది? L. D. C. scale పెట్టవలె ననియూ, లేక యింకే దైనా fix చేసి implementation చేయడంలో తాత్కాలికంగా అపుచేశారా? అసలు ఆ scale ఎంతో తెలియ జేస్తే సంతోషంగా ఉంటుంది.

శ్రీ యన్. రామచంద్రారెడ్డి :—అది ఆలోచనలో ఉన్నది. ఆలోచన చేసిన తర్వాత దాని report ప్రకటిస్తాము.

శ్రీ బి. హెచ్. నాగభూషణరావు:—మంత్రిగారుచెప్పినట్లు ఇప్పుడుమనం revenue collections చాలా చేస్తున్నాము. బాధ్యతకూడవాళ్ళమీద ఎక్కువ అయింది. వాళ్లు జీతం ప్రభుత్వోద్యోగంలో ఉండే చప్రాసీ మూడు నెలలు సంపాదించుకునేంత కూడ లేదు. కాబట్టి emergency అని కాకుండా రోజులు గడుపు కోటానికి కొంత అయినా ఎక్కువ చేసి నట్లయితే బాగా ఉంటుందేమో ప్రభుత్వం ఆలోచిస్తుందా?

Sri N. Ramachandra Reddy :— I have nothing to add, Sir. Interim relief has been given; the whole matter is under consideration.

శ్రీ వి. శ్రీకృష్ణ (మంగళగిరి):—వేతనాలు పెంచడం విషయం అదివరకు ఆలోచనలో ఉన్నట్లు, ఇప్పుడు emergency మూలకంగా ఆ ఆలోచన మానివేసి నట్లుమంత్రిగారు తెలవిచ్చారు. Emergency కి అయిన దానికి కాని దానికి అడ్డం పెట్టు కోవడం కంటె Village Officers కు సరైన జీతాలు యిచ్చి వాళ్ళను ఉత్సాహపరచడం వల్ల emergency ట్టి కూడ ఎక్కువ కార్యకలాపాలు సాగ టానికి ఉపయోగ పడుతుందని ప్రభుత్వం గమనిస్తుందా ?

శ్రీ యన్. రామచంద్రారెడ్డి:— Emergencyని అడ్డు పెట్టుకోవాలని ప్రభుత్వం ఎప్పుడూ భావించడం లేదు. వాస్తవంగా దేశంలో emergency ఉన్న దని ఈ నిర్ణయాన్ని గైకొన్నది.

శ్రీ జి. సి. వెంకన్న (ఉరవకొండ) :— రెడ్డి కరణాలకు జీతాలు చాల తక్కువ ఉన్నాయని వాళ్ళు విపరీతంగాలంచాలు తీసుకుంటున్నారు. మాకు జీతాలు తక్కువ తీసుకోకపోతే ఎట్లా అని బహిరంగంగానే చెపుతున్నారు. తక్కువ అనే దృష్టితో చాలమంది తీసుకుంటున్నా ఊరికే ఉండి పోయినారు. కనీ సం లంచగొండి తనాన్ని నిర్మూలించే దానికయినా వారి జీతాలు ఎక్కువ చేయ డానికి ప్రయత్నం చేస్తారా ?

శ్రీ యన్. రామచంద్రారెడ్డి:— జీతాలు హెచ్చించిన తరువాత లంచాలు తీసుకోరనే దానికి గౌరవ సభ్యులు బాధ్యత వహిస్తారా ? ఇప్పుడు

ఎక్కడైనా specific cases ఉన్నట్లయితే ప్రభుత్వ దృష్టిలోకి వారు తీసుకు వచ్చినట్లయితే తప్పకుండా చర్య తీసుకుంటాము. అటువంటివి చాలా suspensions జరుగుతూనే ఉన్నాయి. Misappropriation ఎక్కడైతే జరుగుతుందో అక్కడ చర్య గైకొనబడుతుంది. ఎప్పటి కప్పుడు ప్రభుత్వ దృష్టిలోకి తీసుకు వచ్చి నట్లయితే చర్య గైకొనడం జరుగుతుంది.

శ్రీ ఎ. రామచంద్రారెడ్డి:— ప్రభుత్వం యిస్తున్న స్వల్ప వేతనాలు కూడ ఏ నెలది ఆ నెల యివ్వడం లేదు. ప్రతి నెల తాలూకా headquartersకు వస్తుంటే తాసిల్దారు లేక పోవడం, పేష్కార్ లేక పోవడం ఈ విధంగా మూడు నాలుగు చక్కర్లు చేయవలసి వస్తున్నది. ప్రతి నెల వేతనాలు యివ్వవలసిందని అనేక cirulars పంపి నప్పటికీ వాటిని implement చేయడం లేదు. ఇకముం దైనా దీనిని పాటించే విధంగా ప్రభుత్వం order జారీచేస్తుందా ?

శ్రీ యన్ రామచంద్రారెడ్డి:—ఏ తాలూకాలోనో చెపితే తప్పకుండా action తీసుకోబడుతుంది.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు (నందిగామ):— ఇప్పుడు ఈ emergency ఉన్నప్పుడే కొన్ని departments లో యిదివరకు sanction చేసిన emoluments ఎక్కువ చేయడం జరిగింది. కాని దీనిలో యిచ్చిన interim relief చాల తక్కువ. Nominal interim relief అని మన కందరకు తెలుసు. Work load ను దృష్టిలో పెట్టుకొని interim arrangement చేయ డానికి ప్రభుత్వం ఆలోచిస్తుందా ? ఈ emergency 5 సంవత్సరాలు ఉంటుందో 10 సంవత్సరాలు ఉంటుందో ఎవరికీ తెలియదు. అలాంటప్పుడు work loadను దృష్టిలో పెట్టుకొని వెంటనే తాత్కాలికంగా interim relief ఎక్కువ చేయడానికి ప్రభుత్వం ఆలోచిస్తుందా ?

శ్రీ యన్. రామచంద్రారెడ్డి:—ప్రభుత్వం ఉన్నితన్ కమిటీ recommendations ఆలోచన చేస్తున్నది. 5 సంవత్సరాల వరకు emergency ఉంటే, 5 సంవత్సరాల వరకు యిట్లాగే చేస్తారని కాదు. అవసరం అనుకుంటే సవరిస్తారు. ఆలోచన చేయడం జరుగుతుంది. Emergency యింకా పొడిగించబడాలి, దీనిని కూడ యిట్లే పొడిగిస్తే బాగా ఉంటుందనేది ప్రభుత్వ ఉద్దేశ్యం కాదు. ఎక్కడో increments యిచ్చినారు. యిక్కడ యివ్వలేదు. అంటే nature of work ఎట్లా ఉన్నదో, అది కూడ తెలిపిస్తే సమాధానం చెప్పటానికి వీలు వుంటుంది.

Emergency ఎవరూ భోజనం చేయకూడదు. అందరూ ఈ విధంగానే ఉండాలి, appointments గాని increments గాని ఏదీ జరగ కూడదు. అన్నిటికీ ఒకటే rule apply చేయాలని ఉద్దేశ పడడం న్యాయం కాదు. ఆ విధంగా ఏదైనా case ఉంటే individual merits పై ఆలోచన చేసి ఎక్కడెక్కడ అవసరం ఉంటుందో, ఎక్కడెక్కడ ఏ విధంగా చర్యలు గైకొనవలసి ఉంటుందో ఆవిధంగా చేస్తుంది.

శ్రీ కె. అప్పారావు (కైకలూరు):— కొన్ని గ్రామాలు group చేసి గ్రామోద్యోగుల జీతాలు పెంచే ఆలోచన ఉన్నదా? లేదా? వారసత్వాలు పోయి నాయి కాబట్టి ఉన్న పద్ధతిలోనే ఉంచి పెంచే ఆలోచన ప్రభుత్వం చేస్తున్నదా?

శ్రీ యన్. రామచంద్రారెడ్డి:—Recommendations చాలాఉన్నాయి. నేను దీర్ఘంగా చూడలేదు. ఆ ఆలోచన చేసిన తరువాత చెప్పగలుగుతాను.

శ్రీ జె. మల్లారెడ్డి:— జీతాలు సరిపోవని అంటూ సాదర్ వసూలు చేస్తున్నారు. ఆ విషయం ప్రభుత్వానికి తెలుసా?

శ్రీ యన్. రామచంద్రారెడ్డి:— ఎక్క డెక్కడ?

శ్రీ ఎ. రామచంద్రారెడ్డి:— ప్రతి గ్రామంలో సాదరు రూపాయికి ఒక అణా, ఆరు పైసలు తీసుకోవడం జరుగుతోంది.

శ్రీ యన్. రామచంద్రారెడ్డి:—కనీసం ఒక గ్రామం అయినా చూపెడితే అక్కడ తాము సాక్ష్యం యిప్పించినట్లయితే ఆ Village Officer పైన తప్ప కుండా చర్య తీసుకుంటాము.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు:— Emergency ఉన్నది కనుక అన్ని appointments మిగిలిన వన్ని ఆగిపోవాలనే ఉద్దేశం ప్రభుత్వానికి లేదు అని చెప్పారు. చాలా సంతోషం. అలాంటప్పుడు ఈ ఒక్క విషయం ఎందువల్ల ఆగి పోవాలి. కళావెంకటరావు గారు బ్రతికి ఉన్న రోజుల నుంచి అంతకు పూర్వనుంచి జీతాల మీద తీవ్రమైన ఆందోళన జరిపారు, సమ్మె చేశారు. అవన్నీ అయిపోయి నాయి ఇప్పుడు వారికి యిచ్చిన interirn relief చాలా అధ్వాన్నంగా ఉన్నదని మనకందరకు తెలుసు. వెంటనే మరో interirm relief యివ్వడానికి ఎందువల్ల ప్రయత్నం చేయకూడదు. Emergency వల్ల ఏదీ ఆపివేయాలనే ఉద్దేశ్యం

ప్రభుత్వానికి లేదని చెప్పారు. అలాంటప్పుడు ఈ పరిస్థితులలో ఎందుకు ఆలోచించ కూడదు?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి:— 61 నవంబరులోనే interim relief యిచ్చినారు. నేను ఇది వరకే మనవి చేశాను. Committee recommendations లో ఉండే interim relief కంటె హెచ్చుగా కొన్ని సందర్భాలలో యివ్వడం జరిగిందని మనవి చేశాను. వారి ఉద్దేశ్యం ప్రకారం 6 నెలలకు interim relief యివ్వడం ఎట్లా సాధ్యం అవుతుంది ? మొత్తం report ఆలోచనలో ఉన్నది. ఆలోచన చేసిన తరువాత సమగ్రంగా ఏదో ఒకటి చేయడం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

శ్రీ వి. సత్యనారాయణ:— మంత్రిగారు తమ సమాధానంలో ఏదైనా స్పెసిఫిక్ కేసును తమ దృష్టికి తీసుకు వస్తే తప్పకుండా చర్య తీసుకుంటామని యీ సందర్భంలో రెండు మూడు సార్లు చెప్పారు ఇరగవరం అనే గ్రామములో ఎకరానికి 36 రూపాయల చొప్పన గ్రామ మునసబు, కరణం వసూలు చేశారు. తహసిల్దారు, డెప్యూటి కలెక్టరు యొక్క అనుమతి కూడ ఇందుకు వారు పొందినట్లు తెలుస్తున్నది. ఒక సంవత్సరం క్రితమే నేను స్వయంగా దీనిని ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చాను. వ్రాత మూలకంగా ఎవిడెన్సు కూడ యివ్వడం జరిగింది ఇంత వరకు దీనిపై ప్రభుత్వం ఏమీ చర్య తీసుకోలేదు. ఇప్పుడు మా దృష్టికి తీసుకు వస్తె తప్పకుండా చర్య తీసుకుంటామని మంత్రిగారు పదేపదే అనడంలో అర్థమేమైనా ఉంటుందా ?

Sri N. Ramachandra Reddy :—I do not remember : I will have to look into the cases.

శ్రీ వి. సత్యనారాయణ:— తణుకు తాలూకాలో ఇరగవరం అనే గ్రామం విషయంలో ము ఖ్య మం త్రి గా రి ని, యీ మంత్రిగారిని నేను స్వయంగా కలుసుకున్నాను కలెక్టరుగారు ఎంక్వయిరీకి రావడం కూడ జరిగింది. అది ఋజువయింది. సభలోనే ప్రభుత్వ దృష్టికి రెండుసార్లు తీసుకు వచ్చాము. ఆ తర్వాత ప్రశ్నల రూపకంగా కూడా తీసుకువచ్చాను. ఇప్పటికి సంవత్సరం అయింది. సుమారు పదెనిమిది వేల రూపాయలు అక్కడ ఆ విధంగా వసూలు చేశారు. దానికి రశీదులు కూడ యిచ్చారు. ఆ రశీదులు కూడ ప్రభుత్వం వద్దనే ప్రస్తుతం వున్నవి. కేసు వారిముందు వున్నప్పటికి యింతవరకు చర్య తీసు

కోకుండా స్పెసిఫిక్ కేసు తీసుకు వస్తే చర్య తీసకుంటామని మంత్రిగారు అన డంలో న్యాయమేమైనా వున్నదా ?

శ్రీ యస్. రామచంద్రా రెడ్డి:—అది ఋజువయిందని గౌరవ సభ్యులు చెబుతున్నారు. ఋజువయిన తర్వాత కూడ ఎందుకు చర్యలు తీసుకోలేదో విచారించి ఆ అధికార్లపై చర్య తీసకుంటాము

శ్రీ తెన్నేటి విశ్వనాథం:—జీతం మాట ఎలా వున్నప్పటికి, ప్రతి చోట స్టేషనరీ లేదని, అందువలననే రశీదులుకూడా యివ్వలేకపోతున్నామని కంప్లైయింట్ చేస్తున్నారు. అటువంటి కంప్లైయింట్ లేకుండ వెంటనే వారికి స్టేషనరీ సర్దుబాటు చేయడానికి ప్రయత్నిస్తారా ?

శ్రీ యస్. రామచంద్రా రెడ్డి:—అటువంటి కంప్లైయింట్ వచ్చినమాట వాస్తవమే. అందుకుగాను తాము ప్రింట్ చేసి యివ్వవచ్చునని కలెక్టర్సుకు ఆజ్ఞ. ఓను దృష్టికి తీసుకు వస్తూ తెలియజేయడమైనది. కనుక ఇకముందు అటువంటి కంప్లైయింట్ వుండదని మనవి జేస్తున్నాను.

Furnishing of Data to Statistical Authorities.

1066—

* 1426 *Q.—Sri P. Rajagopal Naidu (Put by Sri Ramachandra Rao Deshapande)*:—Will the hon. Minister for Planning be pleased to state:

(a) whether instructions were issued to all officials especially to Revenue officials compelling them to give data to Statistical authorities whenever they require; and

(b) if not, when they will be issued?

The Minister for Planning (Dr. M. Chenna Reddy):—

(a) No specific instructions have been issued to the Revenue Officials for furnishing Statistics like Agricultural Statistics to the Director, Bureau of Economics & statistics as there are already clear standing orders in the Revenue manuals like Manual of Taluq Accounts Famine Code etc., for furnishing them periodically to the Bureau of Economics and Satistics. As regards the statistics of other Departments, instructions have been issued to the concerned Heads of Departments wherever necessary to furnish them periodically to the Direc-

tor, Bureau of Economics and Statistics for compilation and bringing out Statistical Publications like Statistical Abstract, Hand Book of Statistics etc.

(b) Does not arise.

శ్రీ యస్. వేమయ్య:— జిల్లా స్థాయిలోకూడ యీ స్టాటిస్టికల్ ఆఫీసర్స్ వుంటున్నారు. తాలూకాలనుండి, డిపార్టుమెంట్సు నుంచి వారు ఇన్ఫర్మేషన్ స్టాటిస్టిక్స్ గేదర్ చేసి పంపిస్తున్నారు. వారు పూరికే గేదర్ చేయడం వరకే గనుక యీ ఉద్యోగం అనవసరంగా కనబడుతున్నది. డైరెక్టుగా ప్రభుత్వమే ఆయా డిపార్టుమెంట్సునుండి స్టాటిస్టిక్స్ తెప్పించుకుంటే సరిపోతుందిగదా, అప్పుడు యీ ఉద్యోగం యొక్క అవసరం ఏమిటి ?

డా. యం. చెన్నారెడ్డి :—ఆయా డిపార్టుమెంట్సు నుండి స్టాటిస్టిక్స్ తెప్పించిన తరువాత, డిస్ట్రిక్ట్ లెవెల్‌లో వాటిని coordinate చేయడానికి అనుభవం కలిగి, ట్రెయినింగ్ పొందిన ఒక ఆఫీసర్ అవసరమని ప్రభుత్వంయొక్క అభిప్రాయం. అంతేగాక, బ్లాక్సులో ప్రోగ్రెస్ అసిస్టెంట్సు కూడ పనిచేస్తున్నారు. వారి వర్క్‌ను సూపర్‌వైజ్ చేసి, coordinate చేయడం అవసరం.

Sri M. Ramgopal Reddy (Maidaram) :—Can the Government think of appointing some honorary Crop Reporters from among the educated farmers ?

Dr. M. Chenna Reddy — The appointment is not necessary and if they can send the information, the same will be received with thanks.

శ్రీ యస్. వేమయ్య :—Coordinate చేయడానికి వారు వుండడం అవసరమంటున్నారు. ఆయా డిపార్టుమెంట్సును వీరు అడుగుతున్నప్పుడు మధ్యలో వీరెందుకు మేమే డైరెక్టుగా ప్రభుత్వానికి పంపుతామని వారు అంటున్నారు. అందువలన మరొకసారి దీనినిగూర్చి దర్యాప్తు జరిపి, యీ పోస్టు యొక్క అవసరాన్ని తెలుసుకొనడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తుందా అని అడుగుతున్నాను.

డాక్టరు యం. చెన్నారెడ్డి :—స్టేట్ లెవెల్‌లోకూడ ప్రతిడిపార్టుమెంటువారు స్టాటిస్టిక్స్ పబ్లిష్ చేసుకోవచ్చు. జిల్లా లెవిల్‌లో కోఆర్డినేట్ చేయడానికి అనుభవం గలిగి, ట్రెయినింగ్ పొందిన ఆఫీసర్ వుండడం అవసరమని అనుకుంటు

న్నాను. ఎవరైనా మధ్య వీరు ఎందరు అని కన్ప్లెయింట్ చేస్తే ఇండివిడ్యువల్ కేసులలో ఏమైనా జరుగుతున్నదేమో తెలియదు. ఇది సైంటిఫిక్‌గా జరగటానికి మాత్రం స్టాటిస్టికల్ ఆఫీసర్ అవసరమని ప్రభుత్వం అభిప్రాయ పడుతున్నది.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— కరెక్టుగా స్టాటిస్టిక్స్ తయారు చేయడానికి ప్రయత్నించడం మంచిదే. సర్‌చార్జి మొదలైన పనులు త్వరగా జరగటానికి ఇదివరకు విలేజి ఆఫీసర్స్‌కు ఎక్కువ డబ్బు యిచ్చి చేయించారు. వర్కు కావాలంటే ఆ విధంగా చేస్తున్నారు. ఆఫీసర్స్‌యొక్క ఇబ్బందులు మాత్రం చూడడం లేదు. ఈ కోఆర్డినేషన్ అంకెలలోనేనా, ఉద్యోగుల యిబ్బందులు గమనించడంలో కూడ వుంటుందా ?

డాక్టర్ యం. చెన్నారెడ్డి:— వారు సిద్ధాంతంమంచిదని ఒప్పుకున్నారు. ఆచరణలో వస్తున్న ఇబ్బందులను తొలగించడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తుంది. ఆయా డిపార్టుమెంటుల యొక్క సహకారంతో యీ స్టాటిస్టికల్ ఆఫీసర్స్ సైంటిఫిక్ స్టాటిస్టిక్స్ తయారు చేయడానికి ప్రయత్నిస్తుంటారు.

శ్రీ తెన్నేటి విశ్వనాథం:— ఈ ఆఫీసర్స్‌ను నియమించిన తరువాత స్టాటిస్టికల్ రిపోర్ట్సు పూర్వం కంటె త్వరగా వస్తున్నాయా ?

డాక్టర్ యం. చెన్నారెడ్డి:— వస్తున్నవి.

శ్రీ తెన్నేటి విశ్వనాథం:— Latest statistical atlas ఎప్పటిది ?

డాక్టర్ యం. చెన్నారెడ్డి:— నోటీసు యిస్తే చెబుతాను.

శ్రీ జి. సి. వెంకన్న:— ప్రతి బ్లాకు లోను వీరు లేకుండా ఒక్క డిస్ట్రిక్టు లెవిల్ ఆఫీసర్‌ను వుంచి యీ పనిని సైంటిఫిక్ చేయవచ్చును. ఆవిధంగా చేసి ఖర్చును తగ్గించ డానికి ప్రభుత్వం ప్రయత్నిస్తుందా ?

డాక్టరు యం. చెన్నారెడ్డి:— ప్రోగ్రెస్ అసిస్టెంట్సు ప్రతి బ్లాకులోను వున్నారు. బ్లాకు లెవెల్‌లో ఫిగర్స్ చాలా జాగ్రత్తగా తీసుకోవలసి వుంటుంది. **Different aspects** అర్థం చేసుకుని వారు అక్కడ పనిచేయవలసి వుంటుంది. అప్పుడే మన స్టాటిస్టిక్స్ మరింత సైంటిఫిక్‌గా తయారవడానికి అవకాశముం

టుంది. ఎప్పుడూ మనం క్వాలిటీ ఇంకాimprove చేయడానికి ప్రయత్నించవలసి వుంటుందని మనవిచేస్తున్నాను.

Compensation to the Submerged area under Vemuluru Project.

1067—

* 391 (1971) *Q.—Sri A. Vasudeva Rao (Huzurnagar)*:—Will the hon. Minister for Irrigation and Power be pleased to state:

(a) whether compensation has been paid to the Land owners for the submerged area under "Vemuluru" Project in Huzurnagar taluk, Nalgonda district;

(b) the reasons for the delay even after the completion of the project some five years ago;

(c) the total number of land owners in the submerged area and the total amount of compensation to be paid; and

(d) when the compensation will be paid to the owners?

The Minister for Irrigation and Power (Sri A.C. Subba Raddy):—

(a) It has not been paid so far.

(b) The valuation of the lands and the interest payable are under the consideration of the Collector, Nalgonda and the Board of Revenue;

(c) Forty Three. The present valuation stands at Rs 2,02,851-91

(d) As soon as the P. V. statement is finalised and the award is passed.

శ్రీ ఎ. వాసుదేవరావు:— లాండ్ ఎక్విజిషన్ ప్రొసీడింగ్ అన్నీ అయినవి. రివాల్యుయేషన్ కూడ జరిగినది. అయితే రైతులకు ఏ తేదీ నుండి కాంపెన్సేషన్ యివ్వవలయుననే దానిలో పేచీవున్నట్లు తెలుస్తున్నది. మార్చిమాసాంతము లోగా దీనిని సర్దుబాటు చేసి, రైతులకు ఇవ్వడానికి ప్రయత్నిస్తారా?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి:— ఎప్పుడు ప్రభుత్వం ద్వారు ఆ భూములు స్వాధీనం చేసుకున్నారు అనే విషయంలో పేచీ వున్నది గాని, ఎప్పటి నుండి యివ్వాలనే దానిలో పేచీ లేదు. ఎప్పటి నుండి ఎప్పుడు స్వాధీనం చేసుకున్నారో అప్పటినుండి యిస్తారు. కాని, ఎప్పుడు స్వాధీనం చేసుకున్నారనేది రికార్డ్సులో

తెలియడం లేదు. దీనిని త్వరగా పరిష్కరించడానికే ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నదని మనవి చేస్తున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— వర్కు ఎప్పుడు ప్రారంభించారో చూస్తే ఎప్పుడు స్వాధీనం చేసుకున్నదీ తెలిసి పోతుందిగదా ? ఆ విషయం రికార్డ్సులో వున్నదా ?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి:— మొదలు పెట్టిన మూడు నాలుగు సంవత్సరాలలో పని పూర్తి అయిపోతుంది.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— ఎప్పుడు పని డిగ్గింగ్ ప్రారంభిస్తారో దానిని బట్టి ఎప్పుడు స్వాధీనం చేసుకున్నది తెలుస్తుంది గదా.

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి:— డిగ్గింగ్ కాదు. చెరువు నీళ్లతో ఆ భూమి నింపబడుతుంది.

శ్రీ వి. విశ్వేశ్వరరావు (మైలవరం):— చెరువు పోయడం సరే, పోసిన తరువాత, అప్పటి నుండి రైతులకు డబ్బు యివ్వడానికి పూనుకుంటే ఆ చెరువు క్రింద భూమి కొనుక్కొనడానికి అవకాశముంటుంది. ఆ తర్వాత ఎప్పుడో చాల తక్కువగా కాంపెన్‌సేషన్ యివ్వడం వలన వారేమీ భూమి కొనుక్కోలేక పోతున్నారు. కొన్ని సందర్భాలలో ఎకరానికి ఇరవై సెంట్లు కూడ వారికి రావడం లేదు. అందువలన ఎక్వైర్ చేసిననాడే ఎలియనేషన్ ప్రపోజల్స్ తయారు చేయడానికి చర్యలు తీసుకుంటారా ?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి:— ఎస్టిమేట్ తయారయినప్పటినుండి కాంపెన్‌సేషన్ ఇవ్వడానికి గాను రెవిన్యూబోర్డులో వుంటుంది. అందులో కొంత అలస్యం జరుగుతుంది. నోటీసులు సర్వ్‌చేయడం వంటి ప్రొసీజర్ వుంది. ఆ తర్వాత పి. డబ్ల్యు. డికి సంబంధించి వాల్యూయేషన్ పనిచేయడం, స్టేట్‌మెంట్స్ తయారు చేయడం శాంక్షన్ కాంగానే ఇవ్వడం జరుగుతుంది. దీనికి ముందుగానే కేటాయింపు జరిగి వుంటుంది. ఈ ప్రొసీజర్‌లో వున్న ఆలస్యాన్ని గమనించ వలసిందిగా సభ్యులను కోరుతున్నాను.

శ్రీ ఎ. వెంకటేశ్వరరావు (నరసంపేట) :— ఎస్టిమేంటు శాంక్షనయినప్పటినుంచి కాంపెన్సేషను యిచ్చే సమస్యారాదా?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి :— భూమి స్వాధీనం చేస్తున్నప్పటినుంచే వస్తుంది.

శ్రీ జి. రామారావు (గుడివాడ) :— అవార్డు ఎప్పుడు పాస్ అయింది?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి :— 21.8.59 లో కంప్లీటు అయింది. 23-8-59 లో భూమికి కాంపెన్సేషను యివ్వడానికి ప్రొసీడింగ్స్ స్టార్ట్ చేశారు. అది రెవిన్యూ డిపార్టుమెంటులో వుంది.

శ్రీ జి. రామారావు :— అవార్డు ఎప్పుడు పాస్ అయింది?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి :— అది రెవిన్యూ డిపార్టుమెంటుకు సంబంధించిన పని, నాకు సంబంధం లేదు.

శ్రీ వి. విశ్వేశ్వరరావు :—ప్లానులు, ఎస్టిమేట్లు తయారు చేసినప్పుడే ఎంతభూమి మునిగిపోయేదీ ప్రభుత్వానికి తెలుస్తుంది. అప్పుడే డబ్బుకూడా శాంక్షను యిస్తున్నారు. శాంతనుకాగానే కాంపెన్సేషను ప్రొసీడింగ్సుకూడా ప్రారంభిస్తే 5-6 సంవత్సరాలు పట్టే ప్రమాదం వుండదు. అందుకు తగుస్టెప్స్ తీసుకుంటారా?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి :— కాంపెన్సేషనుకు కూడ అప్పటి నుంచే మొదలు పెడతారు. కాని రివైజ్డ్ ఎస్టిమేట్సు వచ్చి కొంచెం వదలి పెట్టడమో, కొంచం ఎక్కువ తీసుకోవడమో జరగడంవల్ల యీ ఆలస్యం జరుగుతోంది.

శ్రీ బి. ధర్మభిక్షం (నల్గొండ) :— ఈ ప్రాజెక్టు నిర్మాణం కొన్ని సంవత్సరాలైనప్పటికీ తేలలేదు. నల్లగొండ జిల్లాలో డిండి, పిండిపోకల, మూసి ప్రాజెక్టులుకూడ పెండింగులో వున్నాయి. రైతులనుంచి భూమి అక్వయిర్ చేసిన తరువాత ప్రభుత్వం ఆలస్యం చేస్తే యిది నిర్లక్ష్యమని రుజువు అవుతోంది. కాంపెన్సేషనుఫే చేసే విషయంలో తొందరగా స్టెప్స్ తీసుకోవడానికి ప్రభుత్వం ఆలోచిస్తుందా ?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి :— నిర్లక్ష్యం కాదు. కాని కొన్ని చిక్కులు వస్తుంటాయి. రికార్డులు పోయాయని ఏదోవస్తుంది. 1960 లో ప్రారంభించారు. అప్పటి నుంచి జరుగుతూనే వుంది. కొన్ని యిబ్బందులుండడంవల్ల ఆలస్యమయింది. మా డిపార్టుమెంటుకు సంబంధించినంత వరకు ఎస్టిమేట్సులోనే యింత డబ్బు అని చూపించ బడుతుంది. రెవిన్యూ డిపార్టుమెంటు వారు అక్వయిరు చేసి

డబ్బు కట్టవలసి వుంటుంది. ఎవరూ చేయాలని ఆలస్యం చేయరు కాని ఒకొ్కక్క ప్పుడు ఆలస్యమవుతూ వుంటుంది.

శ్రీ ఎ. సి. వేమయ్య:— లాండ్ ఎక్విజిషనుకు చాల కంబర్సం ప్రొసీజర్ వున్నది. అందువల్లనే యింత ఆలస్యమవుతున్నది. దానిని అమెండు చేయాలని యిదివరకు ప్రభుత్వ దృష్టికి కూడ తేబడింది. అదేమైనా ఆలోచనలో వున్నదా ? పి. డబ్ల్యు. డి., రివిన్యూ డిపార్టుమెంటు కలిసి చేయవలసి రావడం వల్ల కూడ ఆలస్యమవుతోంది. రెవిన్యూ డిపార్టుమెంటు అ వార్డులుపాస్‌చేయాలి. ఈ రెండు డిపార్టుమెంటులు కూడ సైమల్టేనియస్‌గా వర్కు స్టార్టు చేసినట్లయితే డిలేను అవాయిడ్ చేయవచ్చు. ఇది ప్రభుత్వ దృష్టిలో వున్నదా ?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి:— ప్రత్యేక ప్రశ్న వేయాలి.

శ్రీ జి. సి. వెంకన్న:— తుంగభద్ర ఎగువకాలువ త్రవ్వుతున్నారు. ఒకరి భూమి 30 ఎకరాలు అందులోనే పోయింది, పంట నష్టపోతున్నాడు. ప్రొసీడింగ్స్ ఆలస్యంగా జరుపుతున్నారు. భూమి స్వాధీనం చేసుకున్నప్పటి నుంచీ కాంపెన్సేషను యివ్వాలి; అట్లా చేస్తారా ?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి:— ఎగువ కాలువ విషయం ప్రత్యేకంగా నా దృష్టికి తెస్తే చూస్తాను.

శ్రీ బి. హెచ్. నాగభూషణరావు:—ప్రభుత్వంఎస్టిమేట్సులో 30ఎకరాలు మునిగి పోయిందని వుంటుంది. 5.6 వేలు ప్రభుత్వం వారు కాంపెన్సేషను నిర్ణయించారు. ముందుగా ఎస్టిమేటు ప్రకారం డబ్బు చెల్లించి ఆ తరువాత ప్రొసీడింగ్స్ నడిపితే బాగుంటుంది. అటువంటి ఏర్పాటు చేస్తారా ?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి:— ప్రభుత్వం డబ్బు యివ్వడానికి ఎప్పుడూ సిద్ధంగానేవుంటుంది. ఫైనలైజుచేసినవెంటనేడబ్బుతీసుకోవడానికిరైతులకుఅధికారం వున్నది. అసలు ఆక్టును అమెండు చేయాలి. చేయనంతవరకు యీ ఆలస్యం వుండే తీరుతుందని నా అభిప్రాయం.

శ్రీ జి. సి. వెంకన్న:— తుంగభద్ర ఎగువ కాలువ విషయం ఒక్కటే కాదు. ప్రాజెక్టు క్రింద రైతులనుంచి భూములు స్వాధీనం చేసుకుంటారు. ఆ తరువాత ఒకటి రెండు సంవత్సరము లయిన తరువాత గాని ప్రొసీడింగ్స్ ప్రారంభించే అలవాటు లేదు. రైతు ఈ లోపున సేద్యం చేయడానికి వుండక ఫలసాయం

నష్టపడుతున్నాడు. కాంపెన్సేషను ఫైనలైజ్ చేసి యిచ్చేలోపున నష్టపరిహారం యివ్వడానికి ఆలోచిస్తారా ?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి:— ప్రభుత్వం కాంపెన్సేషను యిచ్చి స్వాధీనం చేసుకోవాలి. ఇవ్వకుండా స్వాధీనం చేసుకుంటే రైతు he has got cause of action. రైతు ఒప్పుదల లేకుండా తీసుకోవటం లేదు.

శ్రీ ఎ. వాసుదేవరావు:— ఏండ్ల తరబడి compensation చెల్లించక పోవడం వల్ల ప్రభుత్వం అదనంగా వడ్డీ చెల్లించవలసి వస్తోంది కారణం లేకుండా ఇట్టి ఆలస్యానికి బాధ్యులైన అధికారులపై గట్టి చర్య తీసుకొని వారి నుంచి యీ వడ్డీ రాబట్టుకోడానికి ప్రభుత్వం ఆలోచిస్తుందా ?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి:— సాధారణంగా ఆఫీసరులవల్ల ఆలస్యం జరగడంలేదు. అది కంబర్సం ఆక్టు. రెవిన్యూ మంత్రిగారు ఆలోచిస్తే బాగుంటుంది.

Maddigundam Project.

1068—

* 877 Q.—*Sri E. Ayyapureddy* (*Put by Sri S. Vemayya*) :—Wil the hon. Minister for Irrigation and Power be pleased to state :

(a) whether the investigation of Maddigundam Project in Nandi kotkur taluk in Kurnool district has been completed ;

(b) if so, the extent of land, expected to come under irrigation;

(c) whether the ayacut under the scheme consists mainly of Government poramboke;

(d) the etstimated cost of the scheme; and

(e) whether the scheme will be taken up during the Third Plan Period?

Sri A. C. Subba Reddy —

(a) Yes, Sir.

(b) 1,320 acres

(c) No, Sir.

(d) Rs. 19,22,700/-.

(e) The proposal have yet to be finalised by the Chief Engineer (Minor Irrigation). It is therefore premature to say when the scheme will be taken up for execution.

Ayacut under Araniar Project.

1069—

* 2454 *Q.— Sri T. Balakrishnaiah* (*Put by Sri S. Vemayya*) :— Will the hon. Minister for Irrigation and Power be pleased to state:

(a) The extent of Wet land that has been irrigated at present by Araniar Project of Satyavedu taluk in Chittoor district;

(b) is there any proposal to extend irrigable facilities to new ayacut from the above project; and

(c) if so, what is the extent of new area of wet and dry land proposed to be irrigated from the above project ?

Sri A.C. Subba Reddy :—

(a) 4,100 acres.

(b) The matter is under examination by local officers.

(c) As the matter is still under examination, it is not possible to furnish information at this stage.

శ్రీ యస్. వేమయ్య :— ఈ స్కీముపల్ల అదనంగా ఎంత ఆయకట్టు వస్తుంది ? ఏవయినా preliminary estimates ఉన్నాయా !

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి :— బహుశా రెండువేల ఏకరాలు వస్తుందని అంచనా. చిత్తూరు ఇంజనీరింగు సిబ్బంది ఎస్టిమేట్లను తయారుచేయడానికి ప్రయత్నం చేస్తోంది. అవి ఫైనలైజు కావాలి, కొన్ని రికార్డులు మదరాసు గవర్నమెంటులో ఉన్నాయి. వాటికొరకు వ్రాసినాము. రెండూ వచ్చిన తర్వాత స్కీముకొరకు ప్రయత్నం చేస్తాము.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— అధ్యక్షా, ఈ స్కీముక్రింద మదరాసు స్టేటులో ఎంత సాగవవుతుంది. మనకు ఎంత సాగవుతుంది ?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి:—మన స్టేటులో 4,100 ఎకరాలు అని చెప్పాను మదరాసు స్టేటులో ఎంత సాగయేది informatien లేదు.

శ్రీ యస్. వేమయ్య:— మదరాసు ప్రభుత్వంనుంచి కొంత రికార్డు రావాలని శలవిచ్చారు. మదరాసు ప్రభుత్వానికి మన ప్రభుత్వం ఎప్పుడు ఉత్తరాలు వ్రాశారు. Expedite చేయించి తెప్పించడానికి ఏ చర్యలు తీసుకున్నారు? ఈ సంవత్సరములో పూర్తిచేయడానికి వీలవుతుందా ?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి :— ఫలానా అప్పుడని ఇన్ఫర్మేషన్ లేదు. మన ఇరిగేషను అధ్యాయిజరుగారు, రెండు మూడు సార్లు రిమైండు చేసినట్లు ఇన్ఫర్మేషను ఉంది. అందువల్ల ఇది రాగానే తయారు చేస్తారు.

Kapalamadugu and Gajuleru Projects.

1070—

* 2598 *Q*.— *Sri C. K. Narayana Reddy* (*Pileru*) :—Will the hon. Minister for Irrigation and Power be pleased to state:

(a) whether any detailed investigation and the estimates relating to Kapalamadugu Project and Gajuleru Project in Yerrawari Palyam Tirkar in Vayapad taluk in Chittoor district have been completed ;

(b) if so, when;

(c) the estimated expenditure therefor ;

(d) whether the said projects have been sanctioned; and

(e) if so, whether the Government would be pleased to issue orders to the concerned departments to execute the same ?

Sri A. C. Subba Reddy :—

(a) No, Sir.

(b) to (e) : Do not arise.

Compensation to the Lands under Baithupalli Project.

1071—

* 2604 *Q*.— *Sri J. Vengala Rao.* (*Vemsoor*):—Will the hon. Minister for Irrigation and Power be pleased to state :

(a) the reasons for non-payment of the compensation so far for the submerged lands under Baithupalli Project in the border of Madhira and Kothagudem taluks of Khammam district;

(b) since how many years the matter had remained pending and the time likely to be required for finalisation of the matter; and

(c) the rates at which the compensation will be paid ?

Sri A. C. Subba Reddy :—

(a) Non-payment of compensation so far was due to the fact that the land acquisition proceedings had to be initiated afresh. Most of the boundry stones of the survey numbers coming under the area of submersion were missing and a Measuring Circle Inspector had to be

deputed by the Collector for necessary survey. It was also due to the necessity of altering the full reservoir level of the Project and modifying the area of submergence etc.

(b) Since the time of restoration of the Project, i. e., since 1943. The time likely to be required for finalisation of the matter is about year.

(c) Rs. 50/- per acre for dry land and Rs. 350/- per acre for wet lands as decided by the Revenue authorities and accepted by the Pattadars.

శ్రీ జె. వెంగళరావు :— కాంపెన్సేషన్ 1943 సంవత్సరములో ఉన్న రేటుప్రకారమా లేక 1963 సంవత్సరములో ఉన్న రేటుప్రకారం యిస్తారా ?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి :— 1943 సంవత్సరపు రేటు అయితే 350 ఉండదు. బహుశా latest rate అయి ఉంటుంది. 50-350 ఉన్నాయి 1943 లో 5-10 రూపాయల రేటు ఉంటుంది.

శ్రీ జె. వెంగళరావు :— అయితే 20 సంవత్సరాలనుంచి నష్టపరిహారం యిస్తున్నారా ? 20 సంవత్సరాలు యివ్వకుండా 350 రూపాయలతోనే నష్టపరిహారం సరిపోతుందా ?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి :— బహుశా latest ఉంటుంది. దానిమీద వడ్డీ వేసి యిస్తారేమో ఆలోచిస్తాం.

శ్రీ వి. విశ్వేశ్వరరావు:— మంత్రిగారు చెబుతూ ఇరవైసంవత్సరాలుగా compensation pay చేయకుండా యింతకాలం ఎందుకుపట్టింది ? రికార్డుల విషయాలు boundary stones లేవని చెప్పారు. రెండుదశాబ్దాలు ఆగి ఎందుకు ప్రభుత్వం మాట్లాడకుండా ఊరుకుంది ? ఈ విషయాలపైన ఆలోచన ఉందా ?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి :— అది నైజాం ప్రభుత్వకాలంలోనిది. రికార్డులు అగుపడలేదు. మన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వచ్చినతరువాత రికార్డులు తెప్పించే ప్రయత్నం చేస్తున్నాం.

శ్రీ కె. యల్. నరసింహారావు:— మంత్రిగారు కాంపెన్సేషన్ విషయం చెబుతూ 350-50 రూపాయల రేట్లు ప్రస్తుతానికి ఉంటాయనీ అప్పుడు 5-10

రూపాయల రేట్లుంటాయనే అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇవ్వాళ్టి పరిస్థితులలో lowest rate, thickly forest ఉన్నప్రాంతంలో కూడా అంత lowest rates లేవు ప్రాజెక్టు ప్రాంతంలో అంత తక్కువరేటు ఉండదు. మార్కెట్టు ధరను దృష్టిలో పెట్టుకొని కాంపెన్సేషన్ యివ్వడానికి ప్రయత్నం చేస్తారా ?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి :— ప్రాజెక్టు ఏరియాలో ప్రాజెక్టు అయిన తరవాత భూముల విలువ పెరుగుతుంది గాని ప్రాజెక్టు కాకముందు పెరుగుతుందంటే అర్థంకాలేదు.

శ్రీ వి. విశ్వేశ్వరరావు:— రైతులు 20 సంవత్సరాలనుంచి పంటలేకుండా ఉండిపోయారు. కాంపెన్సేషనగా యిచ్చిన డబ్బుతో మరొక భూమి సంపాదించుకోగలగని ప్రభుత్వం అభిప్రాయపడుతున్నదా ?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి:— మాకుకూడా యిబ్బందిగానేఉంది. నేనుకూడా రైతుల యిబ్బంది, చూశాను. పాపం, కొంతమంది బీదవారు అయిపోయి ఏమీ లేకుండా అవస్థపడుతున్నారని తెలుసును. అందువల్ల ప్రయత్నం చేసి రైతులకు సహాయం చేయాలనే ఉద్దేశ్యం తప్పకుండా ఉంది. ఆలోచిస్తున్నాం.

శ్రీ వి. విశ్వేశ్వరరావు:- న్యాయం చేయాలని ఉందో లేదో ఆలోచిస్తున్నారా ?

ఎ. సి. సుబ్బారెడ్డి:— ఒక సంవత్సరం లోపల కాంపెన్సేషన్ యిప్పిస్తామని ఆన్సరులో చెప్పాను.

శ్రీ టి. పోతరాజు (విజయవాడ—నార్తు):— కాంపెన్సేషన్‌కు సంబంధించినంతవరకు చాలా చిక్కుగ్గా ఉందని తెలిసినది. Land Acquisition Act ను amend చేయడం చాల చిక్కులతో కూడిన పని. ఇప్పుడు జరిగే నత్తగుల్ల నడక విధానంలో ఆలస్యం జరుగుతోంది. కనుక interim చర్య తీసుకోవాలని మంత్రిగారికి తెలియచేస్తున్నాను. సంవత్సరాల తరబడి కాంపెన్సేషన్ యివ్వకపోవడం, ప్రత్యేకంగా భూమి కొనుక్కునే ఆదాయం తెచ్చుకునే అవకాశం లేనపుడు ఎన్ని వందలైతే పోతున్నాయో డబ్బు యిచ్చే లోగా పంట విలువ కట్టి మామూలు భూమికి కాంపెన్సేషన్‌తోపాటు ఆదాయం విలువ యివ్వాలన్న సూచనకు ఏమంటారు ?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి:— అట్లా అయితే ఏ స్కీమునూ తయారు చేయలేము. స్కీము లన్నిటినీ మూట కట్టి మూల వేయవలసి వస్తుంది.

శ్రీ టి. పోతరాజు:— ప్రభుత్వం అనుసరించే జాగు విధానానికి బలి కావలసినది ప్రజలా ?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి:— ప్రజలు బలికానక్కరలేదు. ప్రభుత్వం సాధారణంగా ప్రజల యొక్క మేలు కోసమే ప్రయత్నం చేస్తుంది. ఒక్కొక్కప్పుడు ఆలస్యం జరుగుతుంది. కాంపెన్సేషనుకు సంబంధించి నంతవరకు ఈ రెండు మూడు తప్ప తక్కినవి కాంపెన్సేషన్ క్వశ్చన్ అయిపోయి ఉంటుంది. అందువల్ల సాధారణంగా జరిగిపోయి ఉంటుంది. ఇబ్బంది వచ్చినప్పుడు ఈ మాదిరి కొంత ఆలస్యమునకు కారణం అవుతుంది. అంత మాత్రాన ప్రభుత్వపు గడ్డు విధానం అని చెప్పినందువల్ల లాభం లేదు. వీలయినంత త్వరగా చేయడానికి ప్రయత్నం చేస్తున్నాం.

శ్రీ పి. సుబ్బయ్య (యెర్రగొండిపాలెం):— అధ్యక్షా, ప్రాజెక్టు పూర్తి అయినది. ఇంకా నష్ట పరిహారం రాలేదు. అందుచేత నష్టపరిహారం చెల్లించే వరకూ తాత్కాలికంగా బంజరు భూములను సాగుచేసుకొనడానికి అనుమతి యిస్తారా ?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి:— చట్టప్రకారం నష్టపరిహారం చెల్లించనిదే ప్రభుత్వానికి right రాదు. రైతు ఒప్పుకుంటే తప్ప పోవడానికి లేదు. కొంత నేల పోయినా కొంతనేల బాగుపడుతుందని ఒప్పుకుంటారు. కొంత చిన్నగా అయినా సాధారణంగా తీసుకుంటారు రైతులు. కాంపెన్సేషన్ యిచ్చే land కొంత పోయినా వారికి ప్రాజెక్టు క్రింద కొంత లాభము ఉంటుంది. ఉండక పోవడం very rare, సాధారణంగా ఎక్కడనో యిబ్బందికరంగా ఉండేచోట ఆలస్యం అవుతుంది. ఇబ్బంది తీర్చడానికి ప్రయత్నం చేస్తున్నాం. అంతేగాని రైతులకు నష్టపరిహారం యివ్వకూడదని కాని, కష్టపెట్టాలని కాని ప్రభుత్వం యొక్క ఉద్దేశ్యం కాదని చెబుతున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:— అధ్యక్షా, ఇప్పటికి 20 సంవత్సరాలైనది. డబ్బు ఫైనలైజు చేయడానికి ఇంకా 10 సంవత్సరాలు పడుతుంది.

25 సంవత్సరాలు వచ్చే సరికి సిల్వర్‌జూబిలీ అక్కడనే జరపవచ్చు. దానికి ఏర్పాటు చేస్తారా ?

Mr. Speaker: —The Minister says that excepting these two cases, in all the other cases, compensation was paid promptly.

Sri Vavilala Gopalakristnayya :—we question it.

Mr. Sveaker :—I think I am right in thinking that excepting in these cases, in all other cases, compensation was paid promptely.

శ్రీ కె. ఎల్. నరసింహారావు :—వారు చెప్పింది అది కాదు.

Mr. Speaker :—He was saying that excepting in these cases, in all other cases,compensation was being paid promptly. These two cases have come to the notice of the Government. There may be hundred. of cases which may not have come to the notice of the Government

శ్రీ కె. ఎల్. నరసింహారావు—: Compensation సందర్భంలో వెనుకబడినా పన్నులు వసూలు చేయడం prompt గానే ఉంటున్నాము, Compensation విషయం లోనే legal difficulties వచ్చాయని అన్నారు మంత్రిగారు అనుకుంటాను.

Mr. Speaker:- Let Mr. Gopalakrishnaiah finish his question.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— 20 సంవత్సరాలైనది అన్నారు మరొక 5 సంవత్సరాలయితే silver jubilee జరుపుకోవచ్చు. ఏ మంత్రిగారు జూబిలీకి వస్తారు ?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి:— బహుశః లీగల్ డిపార్టుమెంటుకు పంపితే మరొకటి కూడ రావచ్చు. ఇది నవాబుగారి హయాం లోనిది. వారికి ఏదో yearly compensation ఇస్తున్నాము. ఇదికూడ అందులో కలిసిపోయిందేమో ! అయినప్పటికి రైతులుబాధపడుతున్నారు. కాబట్టి సంవత్సరం లోపలచూచి వెంటనే రైతులకు సహాయం చేయడానికి ఒప్పుకుంటున్నాము. పన్నులుదండుతున్నామంటున్నారు. కమూనిస్టు పార్టీ అధికారంలోకి వస్తే పన్నులు దండకుండా దెబ్బలు మట్టుకు వెడతాయని అనుకుంటాను

శ్రీ తెన్నేటి విశ్వనాథం:— ఇబ్బంది ఏమిటో particular గా చెబితే బాగుంటుంది; వేరే ప్రశ్నలుండవు. ఇందులో వచ్చిన difficulty ఏమి ? ఎందు వల్ల ఆలస్యం అయినది ?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి:— ఇది నవాబుగారి హయాంలో 1943 లో జరిగింది. రికార్డులు కనిపించలేదు. ఆంధ్రప్రదేశ్ వచ్చిన తరువాత రికార్డులు సృష్టించి measurements వేయించి తంటాలు పడుతున్నాము.

శ్రీ జె. వెంగళరావు:— నవాబుగారి time లో జరిగినా ఎవరి time లో జరిగినా బాధ్యత తప్పుకోవడానికి వీలులేదు. మంత్రిగారు 50—350 అని చెప్పింది 1943 లోని రేటు ప్రకారం. నష్టపరిహారం ఈ రోజు మార్కెటు రేటు ప్రకారం ఇవ్వడం న్యాయం. మంత్రిగారు అయిదు రోజులు క్రితమే రైతుల ఇబ్బంది చూశారు.

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి:— 50—350 అప్పటి ధరో, ఇప్పటి ధరో నాకు తెలియదు. అప్పటి ధరే అయితే దానిపై వడ్డీ ఇస్తారేమో, ఇప్పటిరేటు ప్రకారం బహుశా వీలుండదు. నైజాం కాలం నాటిది, నైజాం నుంచే దండుకోవలసి వస్తుందేమో ఆలోచించవలసి వస్తుంది.

Travellers Bungalow at Sirpur, Kaghaznagar.

1072—

* 560 (2309) *Q.*— *Sri G. Sanjeeavareddy* *(Sirpur)* :—Will the hon. Minister for buildings and Highways be pleased to state ;

(a) whether the Government have any proposal to construct a Travellers' Bungalow in the industrial town of Sirpur Kaghaenagar and

(b) if so, when the building will be constructed ?

The Minister for Buildings and Highways (Meer Ahemed Ali Khan)

(a) Yes Sir.

(b) The proposal is being brought forward as Part II Scheme for 1963-64.

شری اے رامچندرا ریڈی - وہاں عالیشان مکانات موجود ہیں اسیی صورت مین مزید اخراجات کرکے انسپکشن بنگلہ تعمیر کرنے کی کیا ضرورت ہے ؟

شری میراحمد علیخان - سرپور میں پیپر مل ہونیکی وجہ سے وہاں اکثر عہدہ‌دار اور پولیس آفیسر وغیرہ جاتے ہین اسلئے وہاں انسپکشن بنگلہ بنانے کی ضرورت محسوس ہوئی -

Abolition of posts of Petition—Writers in Telangana Area.

1073—

* 2816 *Q.—Sri P. Mehendranadh* (*Nagarkurnool*) :—Will the hon. Minister for Law and Information be pleased to state:

(a) whether it is fact that the posts of petition-writers in the Subordinate Courts of Telengana area were abolished after the formation of Andhra Pradesh;

(b) whether the High Court had been pleased to issue instruction for the absorption of such persons as copyists, etc.,

(c) if so, how many petition-writers in such subordinate Courts of Telangana were absorbed as copyists so far;

(d) if not, what is the number of such persons;

(e) what are the facilities provided for them; and

(f) if not, what are the reasons ?

The Minister for Law and Information (*Sri P. V. Narasimha Rao*):—

(a) There were no posts of petition-writers in the Subordinate Courts in Telangana area borne in the cadre of any service relating to the Judicial Department and therefore the question of abolition of these posts does not arise.

(b) to (f) } Do not arise.

శ్రీ ఎ. వెంకటేశ్వరరావు :— కాపీయిస్టులున్నారుకదా. Petition writers కాపీయిస్టులని ఉద్దేశం కావచ్చు. వారిని abolish చేశారా ?

శ్రీ పి. వి. నరసింహారావు:— అది వేరు, ఇది వేరు. Petition writer అనే పోస్టులేదు, హైద్రాబాదు హైకోర్టువారు magistratesను judgesను presiding officerను authorise చేసారు— ఎవరైనా qualification ఉన్నవారుంటే వారికి అనుమతి ఇవ్వండి. పార్టీలకు ఏమైనా వ్రాసిపెట్టడానికి, అది post కాదు ; rules లేవు ; వారు మన disciplineకు amenable కారు.

శ్రీ ఎ. వెంకటేశ్వరరావు :— కాపీయిస్టులను abolish చేస్తున్నారు. నరసన్నపేట కోర్టులో ఒక కాపీయిస్టును abolish చేసారు.

శ్రీ పి. వి. నరసింహారావు :— కాపీయిస్టులసంగతి అయితే వేరే ప్రశ్న వేయండి.

Seed Farms.

1074—

* 998 *Q.— Sri P. O. Satyanaraya Raju* :—Will the hon. Minister for Agriculture be pleased to state :

(a) the number of seed farms in the state;
(b) the expenditure increased during 1961-62; and
(c) whether they are running on profit?

The Minister for Agriculture (Sri A. Balarami Reddy) ;—

(a) 195.
(b) Rs. 18.4. lakhs.
(c) The answer is in the affirmative.

శ్రీ ఎ. రామచంద్రారెడ్డి :— లాభదాయకంగానే ఉన్నవని మంత్రిగారు అన్నారు. ప్రణాళికాశాఖామంత్రిగారు నల్గొండజిల్లా పరిషత్తు సమావేశానికి వచ్చినపుడు దిండి ప్రాజెక్టు వద్ద ప్రభుత్వ farm చాలా నష్టదాయకంగా ఉందని జిల్లా పరిషత్తువారు, కలెక్టరుగారు అందరూచెప్పారు. మంత్రిగారుకూడా అంగీకరించారు. 80 లక్షల ఖర్చు అవుతోందని అన్నారు. Figures అంటే ఆదాయంకూడా చెబితే బాగుంటుంది.

శ్రీ ఎ. బలరామిరెడ్డి :— ఫారమ్స్‌వల్ల నష్టంవస్తోందని అందువల్ల చిన్నవాటిని పెద్దవిగా మార్చడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తోంది. ఇప్పటికే 34 పెద్ద ఫారమ్సును ఏర్పాటు చేసాము. 3150 ఎకరాల సాగులోనికి తెచ్చారు. పెద ఫారమ్స్ అన్నింటిలో లాభాలు వస్తున్నాయి. మాధవపురం అనే ఫారమ్‌లో

య. 32.80 సెంట్లకు net profit రు.8465లు వచ్చింది. ఘంటసాలఫారమ్స్‌లో 70 ఎకరాల wet land కు apart from the expenditure on the staff రు. 16,160లు లాభం వచ్చింది. జమ్మలపాలెం గ్రామంలో య. 64.50 సెంట్ల wet land కు రు. 3830లు net profit వచ్చింది. బొప్పాసపల్లిఫారం 100 ఎకరాలకు రు 11,112లు లాభం వచ్చింది. చిన్నపావని ఫారంకు net profit 18 వేల రూపాయలు పైగా వచ్చింది. కొన్ని చోట్ల నష్టం వస్తోందని మాకు తెలుసు. గుర్తించాము. వాటిని close చేసి వాటి స్థానంలో 6675 ఎకరాల ఫారము ఉండేటట్లు కేంద్రప్రభుత్వంవారు ఆదేశించారు. ఇప్పటికే 3150 ఎకరాలలో పెద్ద ఫారమ్సు 34 ఏర్పాటుచేసాము. ఒకటి రెండు సంవత్సరాలలో land acquire చేయడానికి ప్రయత్నంచేస్తున్నాము. గవర్నమెంటు లాండ్సు ఉంటే reclaim చేయడానికి ప్రయత్నం చేస్తున్నాము. ఇంచుమించు రెండు మూడు సంవత్సరాలలో పూర్తిఅయి అన్నిఫారమ్సులోను మనకు లాభం వచ్చేట్లు ఏర్పాటు చేస్తున్నామని హామీ ఇస్తున్నాను. ఒకటి రెండు చోట్ల నష్టం రావచ్చును ; లేదనిచెప్పను.

శ్రీ కె. రామచంద్రారెడ్డి :— మూడు నాలుగు పెద్ద ఫారమ్సు నిర్మించామని చెప్పారు. ఏ జిల్లాలలో నిర్మించారు ?

శ్రీ ఎ. బలరామిరెడ్డి :— అంత సులభంగా ఎట్లా చెప్పగలను ? వేరే ప్రశ్న వేస్తే I will place it on the Table of the House.

శ్రీ ఎమ్. రామగోపాలరెడ్డి :— Seed farms లాభము సంపాదిస్తున్నాయంటున్నారు. వాటిపై లాభాపేక్షలేకుండా చౌకధరకు రైతులకు సప్లయి చేస్తే తద్వారా అధికాహారోత్పత్తికి దోహదం అవుతుందికదా !

శ్రీ ఎ. బలరామిరెడ్డి :— సభ్యులు రెండు issues ను confuse చేస్తున్నారు. Seed రైతులకు సప్లయిచేయడమనేది ఒకటి, గవర్నమెంటు ఫారమ్సులో నుంచి seed ఉత్పత్తి చేయడం — that is a different matter.

శ్రీ కె. లక్ష్మీనరసింహారెడ్డి (వరదన్నపేట్) :— పర్యవేక్షణ చేసే ఉద్యోగుల జీతాలు వగైరాలు పోగానే seed farms లో లాభంవస్తోందా ?

శ్రీ ఎ. బలరామిరెడ్డి :— సిబ్బంది ఖర్చులుపోగా లాభం వస్తున్న figures నే నేను చదివాను.

శ్రీ తెన్నేటి విశ్వనాథం :— మనది welfare state కాబట్టి seed farms no loss no profit basis మీద నడపడానికి ప్రయత్నించేస్తారా? గవర్నమెంటు capitalist మాదిరి లాభం తీయడానికి, లేదా నష్టం వచ్చేచోట పాడుచేయడానికి కాక prudent management చేసి ప్రజలకు సౌఖ్యం కల్పించడానికి వీటిని no loss no profit basis పై నడిపించడానికి ప్రయత్నం చేస్తారా?

శ్రీ ఎ. బలరామిరెడ్డి :— అది సాధ్యంకాదని మనవిచేస్తున్నాను. మనం employ చేసే labourకు చుట్టుప్రక్కల రైతులు ఇచ్చేదానికంటే ఎక్కువ ఇస్తున్నాము. Scientific methodsలో సక్రమంగా వ్యవసాయం చేసినందువల్ల మనకు లాభం వస్తోంది. వారు చెప్పినట్లుగా no loss no profit ఎట్లాచేయాలో నాకు అర్థంకావడంలేదు.

శ్రీ తెన్నేటి విశ్వనాథం :— Seed ఖరీదు తగ్గించడమే.

శ్రీ ఎ. బలరామిరెడ్డి :— దానివల్ల తగ్గదు. రైతులకు కావలసిన seedకు ఎన్ని crores ఖరీదు అవుతుందో లెక్కవేస్తే తెలుస్తుంది.

Closing of Agricultural Seed Farms

1075—

* 1103 *Q.—Sri G. C. Kondaiah (Put by Sri S. Vemayya)* :— Will the hon.Minister for Agriculture be pleased to state :

ఏ రాజకీయకాలం నాటిదో మనకు తెలియాలి. దొరికితే బజారులో నయాపైసకు కూడ ఎవరూ కొనరు. Historical value వచ్చేటప్పటికి 1000 రూపాయలు, 10 వేల రూపాయలుకూడ యిచ్చి కొన్నవి ఉన్నాయి. Asoka's time లోనిది ఒక తుత్తునాగం నాణెం దొరికి నట్లయితే 1000 రూపాయలకు కూడ కొనే వాళ్ళు ఉన్నారు. కనుక value పెట్టినట్లయితే miss అవుతుంది. మొట్ట మొదటి Actలో 4వ సెక్షన్‌లో "whenver any treasure exceeding an amount or value of Rs. 10 is found" అని వాళ్ళు liberal interpretation యిచ్చారు. ఇప్పుడు వీళ్ళు ఆ interpretationను uestrict చేస్తున్నారు. భూమిలో ఉన్నది ఏదైన సరే దొరికినదల్లా treasure అని వ్రాశారు. ప్పుడు 10 రూపాయలు విలువ కలిగిందే treasure అని వీళ్ళు వ్రాస్తున్నారు. కేసులు తీసుకోవడం వ్యవహారంలోకి వచ్చేటప్పటికి 10 రూపాయలు విలువ గలిగినవి చేయమని చెప్పారు. ఇక్కడ అసలు నేలలోనుంచి తీసేప్పుడే దాని విలువ చెప్పాలి. వాళ్ళు చెప్పిన దానికి వీళ్ళు చెప్పిన దానికి చాల తేడా ఉన్నది. Central Government permission కావాలని చెప్పారు. Section 4లో 10 రూపాయలు తీసివేయడానికి permission తెచ్చుకున్నారు. Amendmentను ఒప్పుకునే టట్లయితే Central Governmentకు పోవాలి అని అనడానికి వీలులేదు. Intepretationలో 10 రూపాయలు అని add చేయడానికి permission తెచ్చుకున్నారు. దీనికి permission అక్కరలేదు అంటే దానికి కావలసిన permission దీనికి ఎందుకు అక్కరలేదు? Permission అక్కర లేదు మేము తెచ్చుకొనేదే అంటారా బాధ లేదు. అందుచేత permission నా amendmentకు అడ్డంరాదు. వావిలాల గారిది ఒప్పుకోవచ్చు గాని Central Government అడ్డం వచ్చింది అని తాత్కాలికంగా యిప్పుడు వెళ్ళిపోతే తరువాత సంగతి చూసుకోవచ్చునని వారు argument తీసుకువస్తారు గవర్నమెంటు 10 రూపాయలు యిక్కడ ఎందుకు తీసివేయాలని చెప్పారో దానికి వివరం చెప్పడం లేదు. "In section 4 of the Principal Act in sub-section (1) the words "exceeding an amount or value of Rs. 10/-" shall be omitted" అని ఉన్నది. Omit చేయాలనే దానికి permission తెచ్చుకున్నారు. మళ్ళీ add చేయడానికి permission తెచ్చుకున్నారు. ఇక్కడిది అక్కడ యిక్కడ పెడితే ఏమిటి? Central Govern-

ment యొక్క ఉద్దేశం నేలలో ఏది ఉంటే అది treasure అవుతుంది. అందు వల్ల amendment move చేస్తున్నాను. ప్రభుత్వానికి కూడ యిబ్బంది ఉండ కూడదు. వారి acceptచేస్తారని ఆశిస్తున్నాను.

శ్రీ యస్. రామచంద్రారెడ్డి :— Amendment ఆమోదించడానికి అవకాశం లేదు. నేను చెప్పేది కూడ వారే ఊహించి తెలిపినారు. Government of India వారి permission ఉన్నదని ప్రత్యేకంగా చెప్ప నవసరం లేదు. 10 రూపాయల valueకంటె హెచ్చుగా ఉన్నదనే విషయం ఇదివరకు Actలో ఉన్నది. దానిని కేవలం definitionలో clarifyచేయడం జరిగింది కాని వేరే విధంగా తీసుకువచ్చి చేర్చింది ఏమీలేదు.

Mr. Deputy-Speaker :—The question is :

"In Sub clause (b) delete the words' of value exceeding Rupees ten. "

The amendment was negatived.

Mr. Deputy Speaker :—The question is :

"That Clause 2 do stand part of the Bill."

The motion was adopted,

Clause 2 was added to the Bill.

Clause 3

Sri Vavilala Gopalakrishnaya :—Sir, I beg to move :

"Add the following at the end of Section 4 of the Principal Act :

'and the Collector after the receipt of the notice shall notify in the Andhra Pradesh Gazette not later than one month of the receipt of the report and finalise within two months of the notification in the Gazette, i.e., three months of the receipt of the report "

Mr. Deputy Speaker :—Amendment moved.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:— Procedure లో చాల ఆలస్యం అవుతున్నదని వారు కూడ అన్నారు. దానిని తేలికచేయడం కోసం నేను ఇక్కడ add చేయమని చెబుతున్నాను.

"The Collector after the receipt of th · notice shall notify in the Andhra Pradesh Gazette not later than one month of the receipt of the report and finalise within two months of the noification in the Gazette, i. e., three months of the receipt of the report."

అని అంటే-- సంవత్సరాల కొలది ఉండాల్సిన అవసరం లేకుండా పైగా చెయ్యి జారిపోతున్న పరిస్థితిలో. ఎంత త్వరగా పని కావడానికి వీలు వుంటుందో అంత త్వరగా పట్టుకోడానికి వీలుఉంటుంది. అందువల్ల నేను చెబుతున్నాను.

శ్రీ యస్. రామచంద్రారెడ్డి:— ఇదివరకే మనవి చేశాను. కేవలం ఈ Act సంబంధించినది కాదు. మిగతా Acts అన్నిటి విషయంకూడ Collectorకు యిదివరకే ఉత్తరువులు జారీచేయబడ్డాయి. District gazettes timely గా రావాలని ఆ విధంగా చేయడం జరిగింది. ప్రత్యేకంగా జాప్యంగా జరగదని నేను అనుకుంటున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:— Specified గాఒక Actలో ఉన్న లోపాలు దిద్దటానికి మనం ప్రయత్నిస్తున్నాము. Act లో ఉన్నటువంటి యిబ్బందులు feel అయినాము. General గా చేస్తాము అంటే ఏమి లాభం ? Actకు ఒక ఉద్దేశ్యం లేదన్న మాట అది చెయ్యరన్న మాట. Negative attitude గాక Positive గా ఏమైనా చెబుతారా? లేకపోతే మమ్మల్ని కూడ negative చేయమంటారా ?

శ్రీ యస్. రామచంద్రారెడ్డి:— Negative aspect కాదు. Actలో ఉన్న లోపాన్ని సవరించడం కూడ కాదు. District gazette notify చేయడంలో జాప్యం జరుగుతున్నది అంటున్నారు. ఆలస్యం కాకుండా సరిచేస్తాము అని మనవి చేశాను. కనుక amendment తీసుకురావలసిన అవసరం లేదు అని మనవి చేస్తున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:— 6 నెలలు అయింది gazette చూచి.

Mr. Deputy Speaker :—The question is :

" Add the following at the end of Section 4 of the Principal Act :

'and the Collector after the receipt of the notice shall notify in the Andhra Pradesh Gazette not latter than one month of the receipt of the report and finali e within two months of the notification in the Gazette, i.e., three months of the receipt of the report."

The amendment was negatived.

Mr. Deputy Speaker :—The question is :

" That Clause 3 do stand part of the Bill "

The motion was adopted.

Clause 3 was added to the Bill.

Clauses 4, 5 and 6

Mr. Deputy Speaker : –The question is :

"That Cl uses 4, 5 and 6 do stand part of the Bill."

The motion was adopted

Clauses 4, 5 and 6 were added to the Bill.

Clause 1

Sri N. Ramachandra Reddy :—Sir, I beg to move :

"In clause 1 for the figures "1962" *substitute* the figures "1963."

Mr. Deputy Speaker :—Amendment moved.

(Pause)

Mr. Deputy Speaker :—The question is :

"In Clause 1 for the figures "1962" *substitute* the figures "1963"

The amendment was adopted

Mr. Deputy Speaker :—The question is :

"That Clause 1, as amended, do stand part of the Bill."

The motion was adopted.

Clause 1, as amended, was added to the Bill.

PREAMBLE

Sri N. Ramachandra Reddy :– Sir, I beg to move :

"In the enacting formula, for the word "Thirteenth" *substitute* the word "Fourteenth."

Mr. Deputy Speaker :—Amendment moved.

(Pause)

Mr. Deputy Speaker :—The question is :

In the enacting formula, for the word 'Thirteenth' *substitute* the word 'Fourteenth."

The amendment was adopted,

Mr. Deputy Speaker :—The question is :

" That preamable as amended do stand part of the Bill.

The motion was adopted.

The Preamble, as amended, was added to the Bill.

Sri N. Ramachandra Reddy :—Sir, I beg to move :

"That the India Treasury Trove (Andhra Pradesh Amendment) Bill, 1962, as amended, be read a third time."

Mr. Deputy Speaker :—Motion moved.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:— "పది రూపాయలు" అనే దానిని వారు ఒప్పుకొనలేదు. దీనివలన వచ్చే నష్టాన్ని వారు గ్రహించడం లేదు. చిన్న చిన్న వస్తువులు దొరికితే అవి పది రూపాయలు చేయవు కాబట్టి వాటి రక్షణ గూర్చి చర్య తీసుకోవలసిన అవసరం లేదని క్రింది వారు వ్యవహరించే ప్రమాద మున్నది. తమకు కూడ చరిత్రాత్మక విషయాలలో ఆసక్తి వున్నదనే విషయం నాకు తెలుసు. వెండి నాణెములకైతే కొంత ధరవస్తుంది. ఇత్తడి, రాగి మొదలైన వాటి కేమీ రాదు. ఈ విషయంలో ప్రభుత్వం ఏమి ఆలోచిస్తుంది ? ఇందులో రెండు విషయాలు కలసి వున్నాయి. ఒకటి హిస్టారికల్ వాల్యూ. రెండవది రెవిన్యూ భాగం, అ ట యిది ఎడ్యుకేషన్ శాఖ క్రింద ఉండ వలసింది. రెవిన్యూ క్రిందికి తీసుకువచ్చారు. వారెంతసేపూ అన్ని విషయాలూ అణాపైసలలో చూస్తారు తప్ప యింకేవిధంగానూ చూడరు ప్రభుత్వం కొంత ఉదార హృదయంతో యీ విషయాన్ని యోచించవలసి వుంటుందని మనవి చేస్తున్నాను. బహుశా ఆర్థిక మంత్రిగారికి కూడా గుర్తు ఉండే వుంటుంది, నరసరావు పేట ప్రాంతంలో కొన్ని వస్తువులు దొరికాయి. వాటినంతా లెక్క వేస్తే అర్ధరూపాయి రాదు. కాని

అయిదువేలు, ఆరువేలు యిచ్చి కొనుక్కొన్నవి. వీటిని రక్షించడం విషయంలో ప్రభుత్వం తీసుకోవలసిన శ్రద్ధ చూర్చి మనవిచేశాను. ప్రభుత్వం ఏమైనా చేస్తుందా అని అడుగుతున్నాను.

శ్రీ యస్. రామచంద్రారెడ్డి:— ఇందులో కొత్తవిషయ మేమీ లేదు. ఇంతకు ముందే యీ విషయాలన్నింటికి నేను జవాబు చెప్పాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:— కొత్తవిషయాలు యింకా ఎక్కడి నుండి వస్తాయండి. వారు ఒక్క రెవిన్యూవైపే ఆలోచిస్తారా, ఎడ్యుకేషన్ వైపు కూడా ఆలోచిస్తారా అని అడుగుతున్నాను.

శ్రీ యస్. రామచంద్రారెడ్డి:— ఇంతకు ముందే దానికి జవాబు చెప్పాను. Historical value అనే విషయాన్ని వేరుగా ఆలోచిస్తామని మనవి చేశాను.

శ్రీ యస్. వేమయ్య:—అధ్యక్షా, ఇందులో చాలా దీర్ఘమైన ప్రొసీజరు వుంది. దీనిని తగ్గించడానికి ప్రయత్నించాలి. గెజిట్‌లో ప్రచురించడం నాలుగు మాసాల వరకు వుండడం అంటే అది సంవత్సరాల తరబడి వుండిపోవలసి వస్తుంది. ఈ ప్రొసీజర్‌ను తగ్గించడానికి మంత్రిగారు ప్రయత్నిస్తారా ?

శ్రీ యస్. రామచంద్రారెడ్డి: — ఇంతకు ముందు వావిలాల గోపాల కృష్ణయ్యగారు అడిగినప్పుడు యీ విషయానికి కూడా జవాబు చెప్పాను.

Mr. Deputy Speaker :—The question is :

"That the Indian Treasure Trove (Andhra Pradesh Amendment) Bill, 1962, as amended, be read a third time."

The motion was adopted.

Mr. Deputy Speaker :—The House now stands adjourned and will meet again to-day at 11 A.M.

10.32 A.M. (*The House then adjourned till Eleven of the clock*)

[The House reassembled at Eleven of the clock]

(Mr. Speaker in the chair)

APPENDIX

(ఆంధ్ర ప్రదేశ్ శాసన సభలో, శాసన మండలిలో 1963-64 సంవత్సరపు బడ్జెట్టును సమర్పిస్తూ 1963 ఫిబ్రవరి, 20 వ తేదీన ఆర్థిక మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డిగారు చేసిన ప్రసంగం.)

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి:— అధ్యక్షా,

1963—64 సంవత్సరపు ఆంధ్రప్రదేశ్ బడ్జెట్టును సమర్పిస్తున్నాను. రాష్ట్రంలోనూ, దేశంలోనూ ఉన్న ఆర్థిక పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని ఏటేటా బడ్జెట్టును తయారు చేయటం జరుగుతూ వుంటుంది. ఇది గౌరవ సభ్యులకు తెలిసిన విషయమే. మూడవ పంచవర్ష ప్రణాళికను ప్రారంభించుకున్నాం. దేశంలోని ఆర్థిక స్థితిగతులు కొంచెం గడ్డుగానే ఉన్నయ్. ఇంతలో మిత్రద్రోహి అయిన మన పొరుగు దేశం మనపై నిర్హేతుకంగా చేసిన దాడి మూలంగా జాతీయ అత్యవసర పరిస్థితి ఏర్పడింది. అందు మూలంగా, ఆర్థిక పరిస్థితి మరింత క్లిష్టమైంది. మూడవ ప్రణాళిక లక్ష్యాలను కొనసాగించటంలో, విద్యుచ్ఛక్తి, నీటిసాగు, రవాణా రంగాలకు చాలా ప్రాముఖ్యం వుంది. కాని ఈ మూడు ముఖ్య రంగాల్లోను ఇదివరకే మనం కొన్ని ఇబ్బందులను ఎదుర్కొంటున్నాం—విదేశీ మారక ద్రవ్యం, తదితర విషయాల్లోను మనకు ఇబ్బందిగా వుంది. మరి అత్యవసర పరిస్థితిని ప్రకటించటంతో యావత్తు జాతీయ ఆర్థిక వ్యవస్థను యుద్ధావసరాలకు అనుగుణంగా తీర్చి దిద్దవలసి వచ్చింది. ఒకప్రక్కన మూడవ ప్రణాళిక లక్ష్యాలను సాధించాలి. మరొక ప్రక్కన దేశరక్షణ అవసరాలను తీర్చుకోవాలి. ఇందుకై రాష్ట్ర, కేంద్ర ప్రణాళికలను తిరిగి పరిశీలించటం జరిగింది. జాతీయ ఆర్థిక వ్యవస్థకు, దేశరక్షణకు ప్రత్యక్షంగా సంబంధం ఉన్న కార్యక్రమాల వేగాన్ని త్వరితం చేసే విధంగానూ, అంత తొందరలేని కార్యక్రమాలను ఆపటమో లేక కొంచెం నిదానంగా అమలు జరిపే విధంగానో ప్రణాళికలను సవరించటం జరిగింది, అయితే ప్రణాళికకు తిరిగి రూపు రేఖలను తీర్చి దిద్దటంలో, ప్రణాళికా సమితి పారిశ్రామిక రంగంలోని కృషిని అధికం చేయాలనటంతో పాటు, వ్యవసాయ రంగంలో కూడా ఉత్పత్తి పెరిగేట్లు తగిన శ్రద్ధ తీసుకుంది. ఎందుకంటే వ్యవసాయపు ఉత్పత్తి పెరిగితే, మనం విదేశాల నుంచి ఆహారధాన్యాలను దిగుమతి చేసుకో నక్కరలేదు. అందు మూలంగా విదేశీ మారక ద్రవ్యాన్ని నిలవ చేసుకోన గలుగు

తాం. ప్రణాళికకు సంబంధించిన మిగతా వివరాలనుగురించి సందర్భానుసారంగా చర్చిస్తాను. ప్రణాళికా నిర్వహణకై రాష్ట్రాలకు చేస్తున్న ఆర్థిక సహాయాన్ని, జాతీయ అత్యవసర పరిస్థితి మూలంగా, పెంచటానికి అవకాశం ఉండదని, కేంద్ర ప్రభుత్వం, ప్రణాళికా సమితి, ఆయా రాష్ట్రాలకు తెలియజేసినై. మరి వచ్చే సంవత్సరం రాష్ట్రాలు ఋణాల కోసం ప్రయత్నించవు. ఎందుకంటే, కేంద్ర ప్రభుత్వం తానే ఒక సమగ్ర ఋణాన్ని సమకూరుస్తుందని, ఆ ఋణమే అటు కేంద్ర ప్రభుత్వానికీ, ఇటు రాష్ట్రాలకూ వినియోగం అవుతుందనీ తెలియజేసింది. ఇదివరలో ఒక్కొక్క రాష్ట్రానికి ఎంతెంత ఋణం లభించేదో, అంత మొత్తాన్ని కేంద్రమే ఇప్పుడు సమకూరుస్తుంది. అయితే ఈ సమగ్ర ఋణానికి అనుకొన్న దానికన్న ఎక్కువ ధనం లభిస్తే, అప్పుడు రాష్ట్రాలకు కూడా కొంత అదనపు మొత్తం లభించవచ్చు. ఇక ప్రణాళికకై అంచనా వేసుకొన్న వసతుల్లో తరుగు ఏమైనా సంభవిస్తే, ఆలోటును రాష్ట్రాలే భర్తీ చేసుకోవాలి—అదనపు పన్నుల ద్వారానో, ఇతర విధానాల ద్వారానో, దేశం ఎదుర్కొంటున్న విపత్తు దృష్ట్యానూ, నాయకుల ఆదేశాలకు ప్రజలు చూపిన అత్యధిక ఉత్సాహం దృష్ట్యానూ, ఈ అదనపు వసతులను సమీకరించటములో ఏమీ ఇబ్బంది ఉండదని నాకు తెలుసు. అదనపు పన్నుల ప్రశక్తి వచ్చినప్పుడు, ఈ విషయం గురించి ఇంకెక్కువ వివరంగా మాట్లాడుతాను.

ఇక రాష్ట్రంలోని ఆర్థిక పరిస్థితి - గత సంవత్సరంలాగానే ఈ ఏడాదీ 1962 లోని ఆర్థిక స్థితిగతులను గురించే ఒక ప్రత్యేక కరపత్రాన్ని తయారు చేయటం జరిగింది. మొత్తంమీద 1962 లో ఆంధ్రప్రదేశ్‌లో పరిస్థితి తృప్తికరం గానే వుందని చెప్పవచ్చు. రాష్ట్రానికి ప్రధానమైన వ్యవసాయ రంగంలోగాని, పారిశ్రామిక రంగంలో గాని ఉత్పత్తి వెనుకబడలేదని చెప్పవచ్చు. అయితే ఏడాది సగటు వినియోగ ధరల సూచీ సంఖ్యల్లో మాత్రం సుమారు 2.1 శాతం పెరుగుదల కన్పించింది. అలాగే ముఖ్యమైన వ్యవసాయపు సరుకుల సగటు టోకు ధరల్లో కూడా, క్రితం సంవత్సరపు ధరల్తోపోలిస్తే, కొంత పెరుగుదలఏర్పడింది—ఒక్క కాయ ధాన్యాల విషయంలో తప్ప. కార్మిక రంగంలో పరిస్థితి పూర్వ సంవత్సరంలో కన్న కొంత అభివృద్ధి చెందింది ఉద్యోగ సదుపాయ కేంద్రాలను ఉపయోగించుకుంటున్న వారి సగటు సంఖ్య పెరిగింది గాని, అధిక ఉద్యోగాల పరిస్థితి మాత్రం కొంచెం క్షీణించింది. ఇంతకు ముందు నే చెప్పిన కరపత్రంలోనే

1961—62 లో జరిగిన ప్రణాళిక కార్యక్రమాల పురోగమనం కూడా ఉదహరించ బడింది. వివిధ రంగాల్లో సాధించిన విజయాలు ఉల్లేఖించ బడినై.

వ్యవసాయోత్పత్తి.

రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లోని పంటలు అధిక వర్షాలవలన, తెగుళ్ళు, జబ్బుల వలన, ముఖ్యంగా రంపపు పురుగువలన దెబ్బతిన్నయ్. అయినా గడచిన రెండేళ్ళలో వరి, మిగతా పంటల దిగుబడి బాగానేవుంది. అధికోత్పత్తికై, పంటల రక్షణ కార్యక్రమాలను విస్తృతం చేయడం, తీవ్రతరం చేయటం జరిగింది, 1962 లో విమానాలలో నుంచి మందులు చల్లి. 25 వేల ఎకరాలలో పంటను సంరక్షించటమైంది. తెగుళ్ల మందులను, మందులను చల్లే యంత్రాలను, డస్టర్లను కొనటానికి, విమానాల ద్వారా మందులు చల్లే విషయంలో విరాళ మివ్వటానికి కేటాయింపును అధికం చేయాలని కూడ భావించ బడింది. తెగుళ్ళమందుల విషయంలో కేంద్రంనుంచి రైతులకు 25 శాతం విరాళం లభిస్తూనే వుంటుంది. కాగా, పదెకరాలకు మించని చిన్నకారు రైతులకు రాష్ట్ర ప్రభుత్వంకూడ మరియొక 25 శాతం విరాళం ఇవ్వాలని నిశ్చయించింది. ఈ విధానంవల్ల చిన్నకారు రైతులు పూర్తి ప్రయోజనాన్ని పొందగలరని ఆశిద్దాం.

పంట బావుల విరాళ పథకాన్ని యీ మధ్య పునః పరిశీలించిన మీదట బావికి రూ. 2,000 వరకు ప్రభుత్వ సహాయమును పెంచుటకు ఉద్దేశించబడింది. ఈపథకము క్రింద యిచ్చే సహాయపు మొత్తము ఆయా జిల్లాలలోని భూసారము, త్రవ్వకపు వగైరా ఖర్చులపై ఆధార పడివుంటుంది. తృప్తికరముగా పూర్తిచేసిన బావులకు, యిచ్చిన అప్పులో కొంత భాగం విరాళముగా ఎంచబడును.

ప్రణాళిక. అభివృద్ధి.

మన రాష్ట్రపు మూడవ పంచవర్ష ప్రణాళిక మొత్తం రూ. 305 కోట్లు గదా. అందులో కేంద్ర ప్రభుత్వ సహాయం రూ. 200 కోట్లు. మిగతా రూ. 105 కోట్లను రాష్ట్రం సమకూర్చుకోవాలి. ఇందులో రూ. 53 కోట్లను అదనపు పన్నుల ద్వారా సంపాదించుకోవాలి.

రూ. 10 కోట్లు ఖర్చుపెట్టుతుంది. త్వరలో పూర్తికాగల మిగతా భారీ రకం, మధ్యరకం నీటిసాగు పథకాలన్నిటికీ కూడా తగు కేటాయింపు చేయబడినవి శ్రీశైలం ప్రాజెక్టు, కొత్తగూడెం థర్మల్ స్కీమ్, బలిమెల ఆనకట్ట పథకం. ఇంకాకొన్ని ముఖ్యమైన విద్యుచ్ఛక్తి పథకాలకు కూడా కేటాయింపులు జరిగినై. పరిశ్రమల రంగంలో, ప్రధానంగా భారీవిద్యుచ్ఛక్తి పరికరాల ప్రాజెక్టుకు, సింథటిక్ డ్రగ్స్ ఫ్యాక్టరీకి కావలసిన స్థలానికి, మురుగుపారుదల, నీటి సప్లయికు, తగు కేటాయింపు చేయబడింది అధిక ఆహారోత్పత్తిని దోహద పరచేందుకై, మత్స్యపరిశ్రమ, పశుపోషణ, పాడి పరిశ్రమ, పాల సప్లయి. సహకార రంగం, వీటి అభివృద్ధికికూడా కేటాయింపులు సరిపోయేంతగా చేయబడినై సాంఘిక సౌకర్యాల రంగంలో, యన్. సి. సి కేడెట్ల శిక్షణకు, వృత్తి పనివారల శిక్షణకు, నిపుణుల శిక్షణకు, వైద్య సహాయక సిబ్బంది శిక్షణకుకూడా తగు కేటాయింపులు చేయబడినై. పౌర సంరక్షణ, సప్లయిల నిర్వహణ, సౌకర్యాల నిర్వహణ, యుద్ధ కృషికి ప్రత్యక్షంగా సంబంధించిన తదితర కార్యక్రమాలకు తగిన మొత్తాలను కేటాయించటం జరిగింది.

1961-92, 1962-63 సంవత్సరాల్లో జరిగిన ఆర్థిక వ్యవహారాలను గురించి క్లుప్తంగా సూచించి, ఆ తర్వాత, వచ్చే సంవత్సరపు బడ్జెటును గురించి తెలియ జేస్తాను.

1961—62 లెక్కలు.

1961-62 సంవత్సరపు రివిన్యూ కాతాకింద వసూళ్లు, రివిన్యూ ఖర్చు వరుసగా రూ. 85.77 కోట్లు, రూ. 90.64 కోట్లు. అంటే రివిన్యూ తరుగు రూ. 4.87 కోట్లు. ఆ ఏడాది పెట్టుబడి వినియోగం రూ. 38.20 కోట్లు. కాగా ప్రజా ఋణంలో రూ. 39.60 కోట్లు పెరుగుదల కన్పించింది. డిపాజిట్లు, ఋణాలు, అడ్వాన్సులు, మిగతా అప్పు పద్దులు వీటి ఫలితంగా నికర వ్యయం రూ. 1.85 కోట్లు.

1962—63 సవరించిన అంచనాలు.

1962-63 సంవత్సరం మొదటి అంచనా ప్రకారం, మొత్తం రివిన్యూ రూ. 115.47 కోట్లు అని భావించబడింది-సవరించిన అంచనా ప్రకారం

మొత్తం రివిన్యూ రూ. 116.43 కోట్లు. వసూళ్ల క్రింద కలిగిన రూ. 96 లక్షల పెరుగుదల ప్రధానంగా ఈ పద్దుల కింద జరిగింది. అయితే కొన్ని ఇతర పద్దుల క్రింద ఇందుకు పెరుగుదలలు ప్రతిగా కొన్ని తరుగుదలలూ ఏర్పడినై.

పెరుగు దలలు :—

IV. ఆదాయపు పన్నులో రాష్ట్రపువాటా	.... రూ. 29 లక్షలు
IX. భూమి రివిన్యూ	... రూ. 395 ,,
XII. అమ్మకపు పన్ను	.... రూ. 87 ,,
XIII. ఇతర పన్నులు, డ్యూటీలు	... రూ. 223 ,,
XVI. వడ్డీ	.... రూ. 141 ,,
LI. అడవులు	.... రూ. 46 ,,
LV కేంద్ర ప్రభుత్వపు ఎక్సైజు డ్యూటీల్లో రాష్ట్రపు వాటా	.... రూ. 81 ,,
LVIII వాణిజ్య తదితర వ్యవహారాల ఫలితంగా వచ్చిన డివిడెండ్లు	.... రూ. 100

ఈ పెరుగు దలలకు ప్రతిగా క్రింది పద్దులక్రింద ఏర్పడిన తరుగుదలలు :—

XIV. స్టాంపులు	.... రూ. 70 లక్షలు
XXIX. పరిశ్రమలు	.... రూ. 49 ,,
XXXVI. విద్యుచ్ఛక్తి పథకాలు	.... రూ. 380 ,,
LII. అమాం ఖాపతు	.... రూ. 458 ,,
LVI. కేంద్ర ప్రభుత్వం నుంచి సహాయపు గ్రాంట్లు	... రూ. 103 ,,

బడ్జెటుకు సంబంధించిన ఆర్థిక కార్యదర్శి వివరణ నివేదికలో, (పేజీలు 1 నుండి 52 వరకు) ఈ మార్పులను గురించి వివరించటం జరిగింది.

రివిన్యూ ఖర్చు :— 1962-63 బడ్జెట్ అంచనాల ప్రకారం, మొత్తం రివిన్యూ ఖర్చు రూ. 113.72 కోట్లు. సవరించిన అంచనాల ప్రకారం రూ. 116.01 కోట్లు. అంటే పెరుగుదల రూ. 2.29 కోట్లు. ఇందుకు కారణమైన ముఖ్యాంశాలు—అప్పు ఖాలూకు వడ్డీకింద, మిగాగ బాధ్యతల వలన కలిగిన పెరుగు దలలు (రూ. 54 లక్షలు): వైద్యం (రూ. 23 లక్షలు), ప్రజారోగ్యం (రూ. 16 లక్షలు). నీటిపారుగు (రూ. 28 లక్షలు), పింఛన్లు, తదితర విరమణ

సౌకర్యాలు (రూ. 18 లక్షలు), ఇందుకు కొంతవరకు ప్రతిగా ఏర్పడిన తరుగుదలలు-జనరల్ ఎడ్మినిస్ట్రేషన్‌కింద (రూ. 40 లక్షలు). వ్యవసాయం (రూ. 23 లక్షలు), పశుపోషణ (రూ. 41 లక్షలు), పరిశ్రమలు (రూ. 25 లక్షలు). విద్యుచ్ఛక్తి పథకాలు (రూ. 261 లక్షలు), రివిన్యూ కాతా కింద, ఖర్చు కింద, వడ్డీ పద్దుకింద, విద్యుచ్ఛక్తి పథకాల పద్దు కింద కలిగిన పెద్ద వ్యత్యాసాలకు కారణం—లెక్కల్లో చేసిన కొన్ని సర్దుబాట్లు. మిగతా వ్యత్యాసాల గురించి ఆర్థిక కార్యదర్శి నివేదికలో (పేజీలు 53 నుండి 124 వరకు) వివరించుట జరిగింది.

రివిన్యూ మిగులు :—1962-63 సవరించిన అంచనాల ప్రకారం, రివిన్యూ మిగులు రూ. 42 లక్షల-మొదటి అంచనాల ప్రకారం రూ. 175 లక్షలు.

పెట్టుబడి ఖర్చు :—ఈ సంవత్సరపు పెట్టుబడి ఖర్చు రూ. 30.17 కోట్లు ఉండగలదు.

ప్రజా ఋణం.

1962 మార్చి నెలాఖరుకు ప్రజాఋణం రూ. 258.24 కోట్లు. ఈ సంవత్సరం ప్రభుత్వం కొత్తగా రూ. 10.96 కోట్ల ప్రజా ఋణాన్ని సేకరించింది. ప్రణాళిక పథకాలకు, ఇతర విషయాలకు కేంద్రం ఇచ్చిన ఋణాల మొత్తం రూ. 51.15 కోట్లు. ఈ సంవత్సరం చెల్లించవలసిన పాత ఋణాల దఫాల వారీ మొత్తాలకు కేటాయింపు చేశాక, మొత్తం ప్రజా ఋణం 1963 మాసాంతానికి రూ. 291.09 కోట్లు ఉండగలదని అనుకుంటున్నాం.

అప్పు, డిపాజిట్లు, వగైరా.

1962-63లో ఋణాలు. అడ్వాన్సులు. డిపాజిట్లు, మిగతా అప్పు పద్దు వ్యవహారాల క్రింద జరిగిన వసూళ్ళు, పంపకాల మూలంగా రూ. 4.66 కోట్ల నికర వ్యయం ఉండవచ్చు.

రొక్కపు నిల్వ.

నే నిప్పుడు ప్రస్తావించిన రివిన్యూ, పెట్టుబడి పద్దుల క్రింద వ్యవహారాల ఫలితంగా, 1962-63 సంవత్సరం రూ. 18.03 లక్షల తరుగు నిల్వతో ముగుస్తుందని భావించబడుతోంది. మరియు ఈ సంవత్సరం రూ. 138.05 లక్షల రొక్కపు నిల్వతో ప్రారంభమైంది.

1963—64 బడ్జెట్ అంచనాలు.

ఇక 1963-64 బడ్జెట్ అంచనాల గురించి ప్రస్తావిస్తాను. 1963-64 రివిన్యూ. ఖర్చు అంచనాల ప్రకారం, మొత్తం రివిన్యూ రూ. 118.36 కోట్లు ఉంటుంది-ప్రస్తుత సంవత్సరపు సవరించిన అంచనా రూ. 116.48 కోట్ల స్థానే.1.93 కోట్లు పెరుగుదలకుకారణమైన ముఖ్యాంశాలు-కార్పొరేషన్ పన్ను మినహా మిగతా ఆదాయపు పన్నుల క్రింద కలిగిన పెరుగుదల, (రూ. 34 లక్షలు) భూమి రివిన్యూ (రూ. 108 లక్షలు), స్టేట్ ఎక్సైజ్ డ్యూటీలు (రూ. 56 లక్షలు), మోటారు బండ్లపై పన్ను (రూ. 41 లక్షలు), అమ్మకపు పన్ను (రూ. 24 లక్షలు)· స్టాంపులు (రూ. 94లక్షలు), వడ్డీ(ర .276లక్షలు),కేంద్రప్రభుత్వపుఎక్సైజుడ్యూటీల్లో రాష్ట్రపువాటా (రూ. 29 లక్షలు), ఇతర పన్నులు డ్యూటీలు (తరుగు రూ. 127 లక్షలు).పింఛన్లకు, తదితర ఉద్యోగ విరమణ సౌకర్యాలకు కేటాయింపులుతరుగు రూ. 47 లక్షలు), వాణిజ్య, తదితర వ్యవహారాల నుంచి డివిడెండ్లు వగైరా (తరుగు రూ. 97 లక్షలు). మిగతా పద్దులు (తరుగు రూ. 108 లక్షలు). ఈ వ్యత్యాసాలకు గల కారణాల గురించి ఆర్థిక కార్యదర్శి వివరణ నివేదికలో (పేజీలు 1 నుండి 52 వరకు) వివరంగా తెలియ జేయటం జరిగింది.

ఇక ఖర్చు విషయం-—1963—64 బడ్జెట్ అంచనాల ప్రకారం మొత్తం వినియోగం రూ. 118.25 కోట్లు—సవరించిన అంచనాల్లోని మొత్తం రూ. 116.01 కోట్లు. ఖర్చులోని ఈ రూ. 2.25 కోట్ల పెరుగుదలకు కారణాలు—అప్పు తగ్గింపుకు లేదా తొలగింపుకు చేసే కేటాయింపు కింద పెరుగుదల (రూ. 177 లక్షలు). విద్య (రూ. 25 లక్షలు), వైద్యం, ప్రజారోగ్యం (రూ. 64 లక్షలు), వ్యవసాయం (రూ. 42 లక్షలు), కమ్యూనిటీ ప్రాజెక్టులు (రు. 40 లక్షలు), సకలార్థ సాధక నదీ పథకాలు, మిగతా నీటి సాగు పథకాలు, (రు.111 లక్షలు), విద్యుచ్ఛక్తి పథకాలు (రు. 141 లక్షలు). వీటికి ప్రతిగా ఏర్పడిన తగ్గింపులు-లెక్కలలోని సర్దుబాట్లవల్ల వడ్డీ క్రింద జరిగిన తగ్గింపు (రు. 347 లక్షలు). పబ్లిక్ వర్క్స్ (రు. 19 లక్షలు) మిగతా పద్దులు (రు. 9 లక్షలు).

1963-64 సంవత్సరపు ఖర్చు బడ్జెట్‌లో ఈ క్రింది పద్దులకు వర్తించే ప్రత్యేక అదనపు గ్రాంట్లు చేర్చబడినై :—

		రు. లక్షలు
1. రాష్ట్ర ప్రధాన రోడ్ల నిర్వహణ	....	75.00
2. ప్రాథమిక, సెకండరీ విద్యకుగాను జిల్లా పరిషత్తులకు పంచాయతీ సమితులకు ఇచ్చే గ్రాంట్లు	....	84.50
3. మోటారు బండ్లపై పన్ను, టోల్సు విషయంలో కలిగిన ఆదాయ నష్టానికి పురపాలక సంస్థలకు నష్టపరిహారం	....	3.00
4. రోగులకై ఆహారపు ఖర్చు, మందుల కొనుగోలు	....	7.60
5. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు	....	9.00
6. పంచదార చెరకు ప్రాంతాలలో రోడ్ల నిర్మాణం	....	10.00

పెట్టుబడి వినియోగం (ప్రణాళిక కాక).

పెట్టుబడి ఖర్చుకు చెందిన భారీ పథకాలన్నీ ప్రణాళికలో చేర్చబడినవి. అయినా నీటిసాగు, రోడ్లు, కట్టడాలు, ప్రజారోగ్యం, పారిశ్రామిక అభివృద్ధి, జమీందార్లకు నష్టపరిహారం వగైరా విషయాలకు చెందిన కొన్ని అంశాలు ఉన్నవి. వాటికి ప్రణాళికలో చోటు లేదు. కాబట్టి వాటిని ప్రణాళికేతర పెట్టుబడి వినియోగంలో కొనసాగించవలసి వస్తుంది. ఈ అంశాలకు గాను వచ్చే ఏడాది బడ్జెట్‌లో చేసిన మొత్తం కేటాయింపు రు. 470.13 లక్షలు.

వివరాలు:—

			రు. లక్షలు
1.	జమీందార్లకు నష్టపరిహారం	...	142.41
2.	పారిశ్రామిక అభివృద్ధిపై పెట్టుబడి వినియోగం	...	67.96
3.	నీటిపారుదల, నడవటకు సౌకర్యాలు వగైరా పథకాలు	...	37.93
4.	కట్టడాలు, రోడ్లను గురించిన పెట్టుబడి వినియోగం	...	146.61
5.	ప్రభుత్వ వ్యాపార పథకాలకు సంబంధించిన పెట్టుబడి వినియోగం	....	48.57
6.	మిగతా పద్దులు	...	26.65
		మొత్తం	470.13

ఋణాలు, అడ్వాన్సులు (ప్రణాళిక కాక).

రైతుల నుంచి ఋణాలు, మిగతా బకాయీలను వసూలు చేసేందుకై 1962-63 సవరించిన అంచనాలలో రు. 5.06 కోట్లు, తీసుకోబడినై. ఇందులో బకాయీల కింద రు. 2 కోట్లు, మామూలు వసూళ్ళకు గాను మిగతాది. తక్కావీ, తదితర ఋణాల బకాయీల కింద రు. 1.50 కోట్లు వసూలు కాగలవని 1963-64 బడ్జెట్‌లో అంచనా వేయబడింది.

ప్రజా ఋణం.

వచ్చే సంవత్సరం ప్రణాళికా పథకాలకు, మిగతావ్యవహారాలకు, సుమారు రు. 48.25 కోట్ల కేంద్ర సహాయం లభించగలదనే ఉద్దేశంతో 1963-64 బడ్జెట్ అంచనాలు తయారు చేయబడినై. కేంద్ర ప్రభుత్వం నుంచి తీసుకొన్న వివిధ ఋణాలను తిరిగి చెల్లించటానికిగాను చేసిన కేటాయింపు రు. 27.50 కోట్లు.

వచ్చే ఏడాదిలో ఈ చెల్లింపులు చేయవలసి వస్తుంది. ఇందు మూలంగా 1964 మార్చి నెలాఖరుకు ప్రజా ఋణం రు.311.84 కోట్లు ఉండవచ్చు. అంటే 1963 మార్చి ఆఖరుకు కన్న నికరంగా రు. 20.75 కోట్ల పెరుగుదల అన్నమాట.

కాగా, ఈ సందర్భంలో గుర్తించుకోవలసిన మరొక విషయంవచ్చే ఏడాది రాష్ట్ర ప్రభుత్వాలేవీ ప్రజల నుంచి ఋణాలను సేకరించవు. కేంద్ర ప్రభుత్వమే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఋణాన్ని సేకరించి, రాష్ట్రాలన్నిటికి తగు మొత్తాలను సమకూరుస్తుంది. ఆ విధంగా కేంద్రం నుంచి ఆంధ్రప్రదేశ్‌కు రూ 11 కోట్ల ప్రత్యేక ఋణం లభించవచ్చు. అయితే 1963-64లో, తన స్వంత కార్యక్రమాలకై రాష్ట్ర విద్యుచ్ఛక్తి సంస్థ మాత్రం రూ. 5 కోట్లదాకా ఋణం సేకరించుకొనటానికి అనుమతింపబడుతుంది.

రొక్కపు నిల్వ.

ఇంతకుముందు నే చెప్పినట్లు, 1963-64 సంవత్సరం రూ.18.03 లక్షల తరుగు నిల్వతో ప్రారంభం అవుతుందని భావించవచ్చు. 1963-64 బడ్జెట్ అంచనాల ప్రకారం రివిన్యూ ఖాతాక్రింద రూ. 10.00 లక్షలు మిగులు తేలుతుంది. అయితే పెట్టుబడి ఖాతాక్రింద తరగు రూ.9.70 కోట్లు. వీటి ఫలితంగా యీ సంవత్సరం రూ. 9.78 కోట్ల తరుగు నిల్వతో ముగియవచ్చు.

ప్రణాళిక వసతులు, 1963—64.

1963-64 రాష్ట్ర ప్రణాళిక మొత్తం వినియోగం రూ. 55.27 కోట్లు. కేంద్ర సహాయం రూ. 34.40 కోట్లు ఉండవచ్చు. మిగతా రూ. 20.87 కోట్లను రాష్ట్రప్రభుత్వం సమకూర్చుకోవలసి వుంటుంది. ఇప్పుడు పూర్వసంవత్సరాల్లోలాగ కాదు. పాతఋణాలను పెద్ద మొత్తాలలో వచ్చేఏడాది మనం చెల్లించుకోవాలి. అందుకు రు. 27.50 కోట్ల దాకా కావాలి. అంటే, కేంద్ర ప్రభుత్వం ప్రజా ఋణం ద్వారా మనకు సమకూర్చే రూ. 11 కోట్ల ప్రత్యేక ఋణం 1963 64 ప్రణాళికా పథకాలకు ఉపకరించదు. ఎందుకంటే ఆ మొత్తం పాత ఋణాల చెల్లింపుకే అవసరం అవుతుంది. రాష్ట్ర ప్రభుత్వం సమకూర్చుకునే రూ.20.87 కోట్లలో రు5.87కోట్ల ప్రస్తుతంరివిన్యూ మిగుళ్ళవలన, ఋణాలు,డిపాజిట్లు వగైరాలకింద వచ్చే నికర వసూళ్ళవలన సమకూరవచ్చు. మరొక రూ.5 కోట్లను రాష్ట్ర

విద్యుచ్ఛక్తి సంస్థ ప్రజా ఋణాలద్వారాను, రు. 40 లక్షలు తన డిప్రిసియేషన్ నిధిలోనించి సేకరించ వచ్చు. ఇక రు. 9.60 కోట్ల కొరదలా మొత్తాన్ని కొత్త పన్నులద్వారానూ, ఖర్చులో సాధించుకొనగల పొదుపుల ద్వారానూ, తదితర మార్గాలద్వారానూ సమీకరించుకోవాలి.

పన్నులు.

శాసనసభ మొదట ఆమోదించిన భూమిపన్ను చట్టాన్ని మళ్లీ ప్రభుత్వం గౌరవ సభ్యుల అభిమతం ప్రకారం కొన్ని ఇబ్బందులను తొలగించేందుకై సవరణ బిల్లు ద్వారా పునః పరిశీలించి వీలయినంత వరకు యిబ్బందులు తొలగింపబడినవి. ఇందువలన మొదట్లో అనుకొన్న దానికన్న పన్నువల్ల వచ్చే ఆదాయం బాగానే తగ్గింది. అయినప్పటికి రాష్ట్ర ఆర్థిక పరిస్థితులను కుదుటబరచి ప్రణాళికా లక్ష్యాలను నెరవేర్చటంలో ఇదిచాలావరకు ఉపయోగపడుతుంది ఈ సందర్భంలో సహాయ సహకారాలను సమకూర్చినందుకు, గౌరవ సభ్యులకు నా ధన్యవాదాలను సమర్పిస్తున్నాను

మోటారుబండ్ల పన్నుల పెరుగుదలకని చేసిన ప్రతిపాదనలను శాసనసభ ఆమోదించింది. తగిన చట్టాన్ని స్టాట్యూట్ బుక్‌లో చేర్చటమైంది కూడా. ఇందుమూలంగా ఆర్థిక పరిస్థితి ఇంకొంత అభివృద్ధి చెందుతుంది.

1962-63 బడ్జెటును సమర్పిస్తూ రాష్ట్రంలోని అమ్మకపు పన్ను ఎలా పనిచేస్తూంది పరిశీలించి, వ్యాపారానికి ప్రతికూలంగా వుండని పద్ధతిని, అభివృద్ధులను సాధించే సిఫార్సులను సూచించ వలసిందిగా అప్లయిడ్ ఎకనామిక్ రిసర్చ్ నేషనల్ కౌన్సిల్‌ను కోరటమైందని, శాసన సభకు తెలిపాను. ఈ కౌన్సిల్ డైరెక్టర్-జనరల్, డాక్టర్ పి. యస్. లోకనాథన్ గారు, పన్నుల విధానం సక్రమం చేయుట విషయంలోను, దాని నిర్వహణ విషయంలోను, తమ సిఫార్సులను కొద్ది రోజుల క్రితం అందజేశారు. వారికి నా కృతజ్ఞతాపూర్వక ధన్యవాదాలు. వారి రిపోర్టు యిప్పుడు ప్రభుత్వ పరిశీలనలో వుంది. తగు మార్పులతో ఒక బిల్లును ఈ సమావేశంలో ప్రవేశ పెట్టాలని అనుకుంటున్నాను.

మోటారుబండ్ల పన్ను మార్పులతో సహా పీటివలన వచ్చే ఏడాది సుమారు రు. 2 కోట్లు అదనపు రివిన్యూ రాగలదని అనుకుంటున్నాం.

1963 64 సంవత్సరంలో మరి నాల్గుకోట్ల రూపాయలు యితర విధానాల వల్ల సమకూర్చుకోవలసి వుంటుంది. అందులో ఒక విధానం—నీరాషాపుల అమ్మకము విషయములో కొన్ని మార్పులతో కట్టుదిట్టాలు చేయడం. పట్టణాలలోని వ్యవసాయేతర భూములపైన తగిన పన్ను విధించటం కూడా మరియొక విధానం.

చిన్న పొదుపు ఉద్యమం.

పొదుపు ఉద్యమం ప్రణాళికకు తగిన వసతులను చేకూర్చటంలో ముఖ్యమైనట్టిది. అయితే ఈ సంవత్సరం అందరి దృష్టి దేశ రక్షణనిధి వైపు, డిఫెన్సు బాండ్లు, డిఫెన్సు సేవింగ్స్ సర్టిఫికేట్సువైపు మళ్లుబట్టి, ఈ పొదుపు ఉద్యమం ద్వారా అనుకున్న ప్రకారంగా వసూళ్ళు రాలేదు. కాగా ఇంకా ప్రజలు పొదుపు ప్రాముఖ్యాన్ని తగినంతగా గుర్తించినట్టు కూడా కన్పించదు—ముఖ్యంగా గ్రామీణప్రాంతాల్లో. కాబట్టి ఇకముందు పొదుపు ఉద్యమ ప్రచారాన్ని, వసూళ్ల బాధ్యతను స్థానిక సంస్థలకు, సాంఘిక సంస్థలకు అప్పగించాలని అనుకుంటున్నాం. ఈ సంస్థలైతే, కేవలం ప్రభుత్వ సంస్థలకన్న ఇంకెక్కువ పటిష్ఠంగా రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకూ వ్యాపించి, కృషిచేయగలుగుతై.

సాధనా సదుపాయాలు.

గడచిన కొలది సంవత్సరాలుగా రాష్ట్ర ప్రభుత్వపు సాధనా సదుపాయాల పరిస్థితి ఏమంత తృప్తికరంగా లేదు. అందుకు ప్రధాన కారణం—అభివృద్ధి కార్యక్రమాల వేగం హెచ్చుటం. పన్నులు, ఋణాలు వగైరాలను వసూలు చేయటంకన్న, ఎక్కువ వేగంగా హెచ్చుమొత్తాలను అభివృద్ధి కార్యక్రమాలపై పెట్టవలసి వస్తూవుంటుంది. అంటే రాబడికన్న ఖర్చు వేగం ఎక్కువ. ఇందు మూలంగా మధ్యమధ్య రాష్ట్ర ప్రభుత్వం రిజర్వు బ్యాంకునుంచి పెద్ద పెట్టున ఓవర్ డ్రాఫ్టులను చేకూర్చుకోవలసివస్తుంది. అయితే అలాంటి సందర్భాలు వచ్చినప్పుడల్లా, కేంద్ర ప్రభుత్వం, రిజర్వు బ్యాంకు చేస్తున్న సహాయం మూలంగా, మనం ఇబ్బందుల్లోంచి బైటపడగలుగుతున్నాం. 1962-63 సంవత్సరం రు. 18.03 లక్షలు మాత్రమే తరుగు నిల్వతో ముగియగలదని మనం ఇప్పుడు ఆశించవచ్చు.

దేశ రక్షణ భారం గురుతరంగా ఉన్న ఈ తరుణంలో, కేంద్ర ప్రభుత్వం పూర్వంలోవలె, ఋణాలిచ్చి, సాధనా సదుపాయాల విషయమై అడ్వాన్సులు, వగైరాలిచ్చి రాష్ట్ర ప్రభుత్వానికి సహాయ పడగదలని మనం అనుకొనకూడదు.

కాబట్టి ప్రణాళికకు, తదితర అవసరాలకు కావలసిన వసతులను సమీకరించు కొన టంలో మనం మన స్వశక్తిపైనే ఆధారపడగలగాలి.

పరిశ్రమలు.

ప్రస్తుత పరిస్థితిలో పరిశ్రమల అభివృద్ధికి మరింత ప్రాముఖ్యం వచ్చింది. ఈ విషయాన్ని, పారిశ్రామిక అధికోత్పత్తి అవసరమనే విషయాన్ని, అందరు గుర్తించారు. ఇదెంతో సముదావహమైన విషయం.

రెండవ ప్రణాళిక ముగింపు నాటికి ఉత్పత్తి అవుతున్న 30 లక్షల టన్నుల నుండి బొగ్గును మూడవ ప్రణాళిక ముగింపునాటికి 60 లక్షల టన్నులదాకా ఉత్పత్తి చేయాలని సింగరేణి బొగ్గుగనుల కంపెనీ తలపెట్టింది.

మూడవ పంచవర్ష ప్రణాళికలోని విస్తరణ పథకానికి ఈ కంపెనీకి రు. 25.83 కోట్లు కావలసి వుంటుంది. ఈ మొత్తము యీ క్రింద విధంగా సమకూర్చ బడుతుంది.

మూలధనం, పెంపుదల: రూ. 6 కోట్లు — రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వపు వాటాలు యిందులో 3 : 2 నిష్పత్తిలో వుంటాయి.

ఋణాలద్వారా కంపెని సేకరించేది రూ. 2.5 కోట్లు;

మిగిలింది కేంద్ర ప్రభుత్వం నుంచి అప్పు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు కంపెనీ రూ. 2.40 కోట్లు, రూ. 3.60 కోట్లు విలువగల ఈక్విటి షేర్లను జారీచేస్తుంది. రాష్ట్ర ప్రభుత్వము కంపెనీ షేర్ల క్రింద యివ్వవలసిన రూ. 3.60 కోట్ల మొత్తములో రూ. 54 లక్షలు కంపెనీ నుండి రావలసిన అప్పును జమకట్టుకోగా మిగిలిన రూ. 3.06 కోట్లు, నగదుగా యివ్వవలసి యుంటుంది. దీని కొరకు కేంద్ర ప్రభుత్వము రాష్ట్ర ప్రభుత్వానికి రూ. 3.06 కోట్లు అప్పుగా యిచ్చుటకు అంగీకరించినది. దీనివలన రాష్ట్ర ప్రభుత్వమునకు యీ కంపెనీ నిర్వహణలో తన ఆదేశాన్ని అమలు జరిపే అధికారం యథాతథంగా వుంటుంది.

నిజాం పంచదార ఫ్యాక్టరీ కూడా ఉత్పత్తిని బాగానే పెంచింది.

క్రితం సంవత్సరపు రు. 68 లక్షల ఉత్పత్తికి ప్రతిగా, ప్రస్తుత సంవత్సరం రు. 85 లక్షల ఉత్పత్తిని ప్రాగాటూల్స్ కార్పొరేషన్ సాధించ గలదని అనుకుంటున్నాం. ఈ కంపెనీ తన ప్రస్తుత యూనిట్లను విస్తరణ చేసుకొంటూనే, కూకట్లపల్లిలో కొత్త యూనిట్లను స్థాపించుటకు భూమిని కూడా సేకరించింది. ఇంతవరకు కలిగిన అడ్డంకులు త్వరలోనే తొలగిపోగలవని కంపెనీకి కావలసిన డబ్బు, విదేశమారకము లభించగలదని ఆశించవచ్చు.

ఆల్విన్ మెటల్ వర్క్స్ తన మూలధనాన్ని ఇటీవల రు. 86 లక్షలతో పెంచి, అధిక ఉత్పత్తి కార్యక్రమానికి పూనుకుంటోంది.

దేశంలోని చాలా బట్టల మిల్లులలాగానే అజంజాహి మిల్స్ కూడ ప్రత్తి మార్కెట్‌లోని అనిశ్చిత పరిస్థితుల వలన ఏర్పడిన ఇబ్బందులను ఎదుర్కొంటుంది.

రాష్ట్రములోని రెండు ఎరువుల ఫ్యాక్టరీల విషయంలోను కొంత అభివృద్ధి జరిగింది. కొత్తగూడెం ఎరువుల ఫ్యాక్టరీని నిర్వహించే "ఆంధ్రషుగర్స్ లిమిటెడ్" సంస్థ విదేశ సహాకారం పొందటానికి కేంద్ర ప్రభుత్వపు అనుమతి కూడ పొందింది. ఈ ఫ్యాక్టరీ నిర్మాణమునకు కావలసిన స్థలము సేకరించబడుతోంది. ఈ ప్రాజెక్టుకు కావలసిన నీటి సరఫరా నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం కిన్నెరసాని నది పైన ఒక ఆనకట్టను కూడా నిర్మిస్తోంది. యీ ఫ్యాక్టరీ పూర్తిఅయిన తర్వాత నెలసరికి 16,000 మెట్రిక్ టన్నుల యూరియాను వుత్పత్తి చేయగలదు.

విశాఖ పట్నంలో నిర్మించబడే రెండవ ప్రాజెక్టులో ప్రతి సంవత్సరము 3.65 లక్షల మెట్రిక్ టన్నుల అమ్మోనియం ఫాస్ఫేటూ, 16,500 మెట్రిక్ టన్నుల ప్రిల్డ్ యూరియా తయారు కాగలవు. ఒక సమగ్రమైన ప్రాజెక్టు రిపోర్టు కేంద్ర ప్రభుత్వానికి సమర్పించబడింది. ఈ ప్రాజెక్టుకు అవసరమైన స్థలమును కౌలుకు తీసుకొనే విషయం విశాఖపట్నం పోర్టు అధికారులతో ప్రాథమిక సంప్రదింపులు జరిగాయి. విదేశీయ సాంకేతిక సహాయ విషయాల్లో కూడ సంప్రదింపులు జరుగుచున్నాయి.

రాష్ట్ర ప్రభుత్వపు సిఫార్సుపై యీ సంవత్సరము 18 కొత్త స్పిన్నింగు మిల్లుల యూనిట్లకు కేంద్ర ప్రభుత్వంచే లైసెన్సులు యివ్వబడినవి. చాలామటుకు లైసెన్సు దార్లు యీ మిల్లుల నిర్మాణమునకు ప్రాథమిక చర్యలు అప్పుడే తీసుకుంటూన్నట్లు తెలుస్తోంది. నిర్ణీత కాలములో అవసరమైన పనులను వారు పూర్తి

చేయగలలని ఆశించ బడుచున్నది లేనిచో వారి కిచ్చిన లైసెన్సులు రద్దు కావచ్చు.

చీరాలలోని సహకార స్పిన్నింగు మిల్లు ఉత్పత్తి అప్పుడే ప్రారంభించింది.

యంత్ర సామాగ్రి సమకూర్చుకొనుటలో ఎన్నో యిబ్బందులు కలిగినా సహకార పంచదార మిల్లులు వాటి కార్యక్రమములు సాగిస్తూనే వున్నాయి, కొన్ని అప్పుడే యీ సంవత్సరము ఉత్పత్తిని ప్రారంభించాయి. మిగాతావి వచ్చే సంవత్సరములో వుత్పత్తి ప్రారంభిస్తాయని ఆశించవచ్చు.

రాష్ట్రంలోని పరిశ్రమలను పెంపొందించి, అభివృద్ధి పరచేందుకై రెండేళ్ళ క్రితం ఏర్పాటు చేయబడిన పరిశ్రమల అభివృద్ధి కార్పొరేషన్ ఎన్నో పారిశ్రామిక ప్రాజెక్టుల కోసం లైసెన్సులకై కేంద్ర ప్రభుత్వానికి దరఖాస్తులు పెట్టుకుంది. హైటెన్షన్, లోటెన్షన్ ఇన్సులేటర్స్ ప్రాజెక్టు విషయంలో కేంద్ర ప్రభుత్వం అప్పుడే లైసెన్సును మంజూరు చేసింది. బాల్, రోలర్, టేపర్, జనరల్ బేరింగ్సు విషయంలో ఒక లెటర్ ఆఫ్ ఇంటెంట్‌ను జారీ చేసింది. సమగ్ర గ్లాస్ ప్రాజెక్టు విషయంలో, దుక్క ఇనుము ప్రాజెక్టు విషయంలోనూ కేంద్ర ప్రభుత్వ ఆమోదం త్వరలోనే లభించగలదని అనుకుంటున్నాం. ఈ ప్రాజెక్టులకు సంబంధించిన సాంకేతిక సహాయం కోసం ఈ కార్పొరేషన్ జెకోస్లోవేకియా, జపాన్, హంగరీలోని సంస్థలతో సంప్రదింపులు జరుపుతోంది ఆంధ్ర ప్రదేశ్‌లో దుక్క ఇనుము ప్రాజెక్టును ఏర్పాటు చేయాలనే ప్రతిపాదన కొంత కాలంగా ప్రభుత్వ పరిశీలనలో వుంది. రాష్ట్రంలోని ముడిపదార్థాల నుంచి తగినదుక్క ఇనుము ఫౌండ్రీ రకాలను ఉత్పత్తి చేసే విషయమై జంషడ్పూర్, నేషనల్ మెటలర్జికల్ లెబొరేటరీ తయారు చేసిన నివేదికను పరిశీలించేందుకై కేంద్ర ప్రభుత్వం ఒక సాంకేతిక సంఘాన్ని నియమించింది. ఈ సంఘం ఈ ప్రతిపాదనల అనుసరించ దగినదిగానే వుందని భావించి, ఉత్పత్తికి సంబంధించిన ఆర్థిక విషయాలను ఇంకెక్కువ వివరంగా పరిశీలించ వలసిందిగా రాష్ట్ర ప్రభుత్వానికి సలహా ఇచ్చింది. తదనుగుణంగా ఏడాదికి లక్ష టన్నుల దుక్క ఇనుము తయారీకి గాను పారిశ్రామిక అభివృద్ధి కార్పొరేషన్ లైసెన్సు కోసం దరఖాస్తు దాఖలు చేసింది. ప్రాజెక్టు మొత్తం ఖర్చు ఏడెనిమిది కోట్ల రూపాయల దాకా ఉండ వచ్చని అంచనా వేయబడింది.

రాష్ట్రంలోని వివిధ ఖనిజాల సంపత్తిని వినియోగంలోకి తెచ్చేందుకు ప్రైవేటురంగంతో సహకరించి, ఖనిజ-పరిశ్రమలను పెంపొందించేందుకు ఏర్పాటు చేయబడిన ఆంధ్రప్రదేశ్ మైనింగ్ కార్పొరేషన్ పూర్తిగా ప్రభుత్వ యాజమాన్యపు సంస్థ. ఈ సంస్థ ప్రస్తుతం కృష్ణా, కర్నూలు జిల్లాలలోని ముడి ఇనుమును, ఖమ్మం జిల్లాలోని బేరైట్సును వినియోగంలోకి తెచ్చేందుకై కృషిచేస్తుంది. కేంద్ర ప్రభుత్వ ట్రేడింగ్ కార్పొరేషన్ ద్వారా ముడి ఇనుము ఎగుమతి చేయబడుతోంది. ఖమ్మంలోని బేరైట్సును కొత్తగూడెం బేరియమ్ కెమికల్స్ లిమిటెడ్‌కు సప్లయి చేయటం జరుగుతోంది. ఈ మైనింగ్ కార్పొరేషన్ కర్నూలు జిల్లాలోని మేలు రకం సున్నపు రాళ్ళ వినియోగం విషయమై కృషి చేస్తుంది. ఇంకా ఇతర ముడి ఇనుము డిపాజిట్లు, మేంగనీస్, పాలరాయి, ఒండుమట్టి, సున్నపురాయి తదితర ఖనిజాల వినియోగానికై కూడా కార్పొరేషన్ కొన్ని పథకాలను రూపొందించింది. ఆస్‌బెస్టాస్, రాగి, గ్రాఫైట్ వగైరా విలువగల ఖనిజాల పరిశోధనకు సంబంధించిన పథకాలుకూడా ఉన్నాయి. రెండు లక్షల టన్నుల ఉత్పత్తి శక్తిగల సిమెంట్ పరిశ్రమకు కార్పొరేషన్ లైసెన్సును మంజూరు చేసింది. ఈ పరిశ్రమ ఖమ్మం జిల్లాలో ఏర్పాటవుతుంది. కాగా, సున్నపు రాయి, ఒండుమట్టి, పాలరాయి, గ్రాఫైట్, మైకా, ఇటుకరాయి ఖనిజాలపై ఆధారపడే మిగతా మధ్యరకం పరిశ్రమలు, వీటిని ఏర్పాటు చేసే పథకాలను గురించి కూడా కార్పొరేషన్ ఆలోచిస్తుంది.

సింథెటిక్ డ్రగ్ ప్రాజెక్టు పని అనుకన్న విధంగా సాగిపోతోంది.

రామచంద్రపురంలోని భారీ విద్యుచ్ఛక్తి పరికరాల ప్రాజెక్టు కొన్ని సాంకేతిక యిబ్బందులవల్ల పూర్తిగా మానివేయబడుటకాని, కాల పరిమితి లేకుండ వాయిదా వేయబడుటకాని జరుగవచ్చునని ప్రజలకు, ప్రభుత్వానికి మొన్నటివరకు చాలా ఆందోళన కలిగించింది. కాని ముఖ్య మంత్రి ప్రధాన మంత్రికి వ్రాసిన మీదట వారిచ్చిన హామీని బట్టిన్ని, కొన్ని రోజుల క్రితం కేంద్ర భారీ పరిశ్రమల మంత్రి హైదరాబాదు వచ్చినప్పుడు వారుకూడ యిచ్చిన హామీని బట్టిన్ని, యీ ప్రాజెక్టుకు కలుగుతాయనుకున్న యిబ్బందులు తొలగిపోయి అనుకున్న విధంగా ప్రాజెక్టు సాగి, అనుకూలపారిశ్రామిక వాతావరణం ఏర్పడుతుందని గాఢంగా విశ్వసిస్తున్నాము. వారికి ధన్యవాదాలు.

మధ్యరకం, చిన్నరకం పరిశ్రమలకు ఋణ సహాయం చేసే ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఫైనాన్షియల్ కార్పొరేషన్ 1962-63 లో సుమారు రూ. 58 లక్షల ఋణాలను 32 సంస్థలకు మంజూరు చేసింది. ఈ సంస్థ నిర్వహిస్తున్న వ్యవహారాలు ఏటేటా వృద్ధిచెందుతున్నవి పారిశ్రామిక ఎస్టేట్లలో ఏర్పాటయ్యే చిన్న రకం పరిశ్రమలకు 1961-62 నుంచి ధారాళంగా సహాయం చేసే పద్ధతివల్ల చాలా సత్ఫలితాలు చేకూరినై. ఎంతోమంది ముందుకు వచ్చారు. ఈ సంవత్సరం కార్పొరేషన్ అప్పిచ్చే రేటును ఏడాదికి 7 శాతంనుంచి 7 1/2 శాతంవరకు పెంచింది—అయితే అనుకొన్న గడువులో అప్పు తీర్చేవారికి 1/2 శాతం మురహా ఇవ్వబడుతుంది.

నీటి పారుదల.

పెద్దరకం, మధ్యరకం నీటిసాగు ప్రాజెక్టుల పని తృప్తికరంగా సాగుతోంది. దురదృష్ట వశాత్తు కొన్ని రాష్ట్రాలు నదీజలాల విషయమై వివాదాలు లేవ దీశాయి. మన రాష్ట్ర ప్రభుత్వం మన ప్రధాన దృక్పథాన్ని పునరుద్ఘాటిస్తూ, సాధ్యమైనంత వెంటనే శ్రీశైలం, పోచంపాడు ప్రాజెక్టులకు అనుమతి నివ్వవలసిం దిగా కేంద్రప్రభుత్వాన్ని కోరుతోంది. ఎందుకంటే, ఎలాంటి పరిస్థితుల్లోకూడా వీటినింకా వాయిదా వేస్తూవుండటానికి మాత్రం వీల్లేదు.

విద్యుచ్ఛక్తి పథకాలు.

పారిశ్రామిక అభివృద్ధికోసం ప్రభుత్వమూ, వివిధ కార్పొరేషన్లు, కంపెనీలు శాయశక్తులా కృషి చేస్తున్నమాట నిజమే. అయినా ఇంకెక్కువగా పురోగమించా లంటే, అందుకు విద్యుచ్ఛక్తి చాలా అవసరం. విదేశీ మారక ద్రవ్యం, దిగుమతులు, వగైరా ఇబ్బందుల మూలంగా విద్యుచ్ఛక్తి పథకాలు కొంచెం దెబ్బతిన్నాయి. అయితే స్వల్పకాలపు, దీర్ఘకాలపు విద్యుచ్ఛక్తి అవసరాల విషయంలో అభివృద్ధిని సాధించేందుకై ప్రభుత్వం వివిధ కార్యక్రమాలను అప్పుడే అమలు జరుపుతోంది. త్వరలోనే పరిస్థితి అభివృద్ధి చెందగలదని ఆశిద్దాం.

తుంగభద్ర జల-విద్యుచ్ఛక్తి పథకం కింద, తుంగభద్ర-నెల్లూరు హైడ్రో-థర్మల్ పథకం కింద, ఒక్కొక్కదానికి 9 మెగావాట్ల శక్తి ఉన్న 8 యూనిట్ల స్థాపన జరుగుతుంది. ఇందులో నాలుగు యూనిట్లు రెండవ ప్రణాళిక కాలంలో ఏర్పాటు చేయబడినై. మిగతా 4 యూనిట్లకు సంబంధిం

చిన పని జరుగుతోంది. ఇవి 1963-64 లో వినియోగంలోకి రావచ్చు. కాగా, నెల్లూరులో 30 మెగావాట్ల శక్తి గల థర్మల్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని వుంది. యంత్రాలు వగైరాల్లో అధిక భాగం అప్పుడే లభించింది. వచ్చే ఏడాది స్థాపన కార్యక్రమం ప్రారంభం కావచ్చు. 1964 ఏప్రిల్ నాటికి వినియోగంలోకి రావచ్చు.

ఎగువ సీలేరు జల-విద్యుచ్ఛక్తి పథకపు పనికూడా చురుగ్గా కొనసాగుతోంది. గుంటవాడ వద్ద ఒక "వెయిర్" నిర్మించబడుతుంది. ఒక్కొక్కదానికి 60 మెగావాట్ల శక్తి వున్న రెండు సెట్లుండే జల-విద్యుచ్ఛక్తి కేంద్రం ఒకటి నిర్మించ బడుతుంది. యంత్రాలు వగైరాలకు స్విట్జర్లండు దేశపు పరపతి సహాయంతో ఆర్డర్లను పెట్టడమైంది. సివిల్ పనులు కొనసాగుతున్నాయి.

కొత్తగూడెం థర్మల్ పథకం కింద, కొత్తగూడెంలో 60 మెగావాట్ల శక్తిగల రెండు సెట్లతో ఒక థర్మల్ కేంద్రం ఏర్పాటు చేయబడుతుంది. ఈ పథకానికి ఆర్థికంగా సహాయ పడుతున్న ప్రపంచ బ్యాంకు తుది ఆమోదం ఇంకా అందలేదు. ఈ లోపు సివిల్ పనులకు ఉపక్రమించటమైంది. వచ్చే ఆర్థిక సంవత్సరం యంత్రాలు వగైరాలకు ఆర్డర్లు పెట్టవచ్చు.

అలాగే రామగుండం థర్మల్ విస్తరణ పథకానికై టర్బో-ఆల్టర్నేటర్‌కు కూడా ఇదివరకే ఆర్డర్లు పెట్టబడినవి. బాయిలర్స్, తదితర సామగ్రి ఆర్డర్లను 1963-64 లో పెట్టటం జరగవచ్చు.

వినియోగం అత్యధికంగా వుండే సమయంలో విద్యుచ్ఛక్తి కొరతను కొంతవరకైనా తగ్గించటానికైనా హైదరాబాదులో 10 మెగావాట్లగ్యాస్ టర్బో సెట్లను ఏర్పాటు చేయాలని వుంది. ఈ సెట్లకు అప్పుడే ఆర్డర్లను పెట్టటమైంది. 1963-64 లో ఈ సెట్లు వినియోగంలోకి రావచ్చు.

ఒరిస్సా ప్రభుత్వంతో చేసుకొన్న ఒడంబడిక ప్రకారం, బలిమెల వద్ద ఆనకట్టను ఒరిస్సా ప్రభుత్వం నిర్మిస్తోంది. ఇది ఉభయ ప్రభుత్వాల సంయుక్త ప్రయత్నం. ఇందుకు కావలసిన ధనాన్ని సవరించిన అంచనాల్లోనూ, వచ్చే ఏడాది బడ్జెట్‌లోనూ, కేటాయించటం జరిగింది-మనప్రభుత్వ వాటా క్రింద.

వార్ధక్యపు పింఛనులు.

వార్ధక్యపు పింఛన్లకై వచ్చే దరఖాస్తులను త్వరగా పరిష్కరించేందుకై ప్రభుత్వం జిల్లా కలెక్టర్లు పాటించవలసిన మంజూరు నిబంధనలను సవరించింది. పౌరుల జాతీయ రిజిస్టరులో గాని లేదా ఓటర్ల జాబితాలోగాని, పేర్కొన్న విషయాల ప్రకారం ప్రస్తుతం వయస్సుకు సంబంధించిన సర్టిఫికెట్టును సమర్పించాలి. కాని కొన్ని విషయాల్లో అలాంటి రిజిస్టర్లలో కావలసిన సమాచారం లభించటంలేదు. అట్టి సందర్భాల్లో, తగిన దరఖాస్తుల విషయంలో దరఖాస్తు దారుని వయస్సును నమోదు చేసే వైద్యాధికారి సర్టిఫికెట్టువుంటె చాలునా అని ప్రభుత్వంయొక్క ఆలోచనలో వుంది.

ఈ పథకమునకు, మరియు క్రిందటి నా బడ్జెట్ ప్రసంగములో సూచించిన మంచి ప్రతిభగల బాల బాలికల ఉన్నత విద్యాభివృద్ధి పథకానికి, అవసరమగు కేటాయింపులు చేయబడినాయి.

జాతీయ అత్యవసర పరిస్థితి.

స్వాతంత్ర్యం సిద్ధించినప్పటినుంచి మన ప్రధాని చైతన్యవంతమైన నాయకత్వం క్రింద, ప్రజలందరకూ ఉన్నతమైన జీవన ప్రమాణం చేకూరేట్టుగా మనం ఆర్థికాభివృద్ధిని వేగపరచటంలో నిమగ్నులమై వున్నాము, అంతర్జాతీయ రంగంలో శాంతియుత సహజీవనం, తటస్థ విధానాలపట్ల మన ప్రజలకు గాఢ విశ్వాసం ఉంది. అలాగే దేశంలో ప్రజాస్వామ్యానికి అనుగుణమైన సోషలిస్టు విధానపు సమాజాన్ని రూపొందించుకొనటంలో మనకు గాఢ విశ్వాసం ఉంది. ంతలో చైనా దేశపు యుద్ధోన్మాదులు నిర్హేతుకంగా మన పవిత్ర భూమిపై విరుచుకపడటంతో, మనం దిగ్భ్రాంతి చెందాం. శాంతి మన లక్ష్యం అయినప్పటికి, మన దేశ రక్షణను పూర్తిగా పటిష్ఠం చేసుకోవలసిన ఆవశ్యకతను అందరూ గుర్తించారు. అలా దేశ రక్షణ పటిష్ఠంగా ఉంటేనే మనం మన విధానాలను, కార్యక్రమాలను నిర్విఘ్నంగా అమలుపరచుకో గలుగుతాం. దేశంలోని ప్రజలందరూ మన ప్రధాని ఆదేశానికి దేశంలోని ఒక్క మనిషిగా లేచి నిలబడ్డారు. ప్రజల సంకల్పదీక్ష మహోత్కృష్టంగా ప్రకటితమైంది. మన రాష్ట్ర ప్రజలూ ఈ ఉత్కృష్ట సంకల్ప దీక్షచే ఉత్తేజితులయ్యారు. మన విధానాల్లో, కార్యక్రమాల్లో అచంచల విశ్వాసాన్ని, శత్రువును తరిమివేయాలనే పట్టుదలను

ప్రకటించారు. మాతృదేశాన్ని బలీయంగా, శాంతినిలయంగా, మహోత్కృష్టంగా బలపరచుకోవాలనే లక్ష్యంతో ఏకమనస్కులైన మన ప్రజల త్యాగశీలానికి గర్వించని వారెవరుంటారు ?

అత్యవసర పరిస్థితిని ప్రకటించగానే, రాష్ట్ర ప్రజా రక్షణ సంఘాన్ని నెలకొల్పాం. ఆ సంఘము, దాని ఉప-సంఘాలు వాటి వాటి వివిధ బాధ్యతలను శ్రద్ధాసక్తులతో నెరవేరుస్తున్నాయి—విరాళాల వసూళ్లు, వ్యవసాయ, పరిశ్రమల రంగాల్లో అధికోత్పత్తి సాధించటం, ధరలను అదుపులో పెట్టడం, సాయుధ దళాలవారికి, వారి కుటుంబాలకు సౌకర్యాలను సమకూర్చటం వగైరా కార్యక్రమాలను గురించి కృషి జరుగుతోంది. ఇదేమాదిరిగా సంఘాలను జిల్లా మ్యునిసిపల్, బ్లాకు స్థాయిలలోకూడా ఏర్పాటు చేయటం జరిగింది. ఇందు మూలంగా రాష్ట్రంలోని యావత్తు ప్రజానీకం దేశరక్షణ కృషిలో పాల్గొనటానికి వీలవుతుంది.

దేశ రక్షణనిధికి మనం మొదట్లో సంకల్పించుకొన్న $3\frac{1}{2}$ కోట్ల ధనాన్ని ఇంత స్వల్ప వ్యవధిలో సమకూర్చిన మన ప్రజలందరికీ ముఖ్యంగా మన రైతాంగానికి నా ధన్యవాదాలు. వారి హృదయపూర్వక సమర్పణ అది. మన ముఖ్యమంత్రి, ఆయన అనుచరులు రాష్ట్రమంతా పర్యటించి. ప్రజలకు ప్రస్తుత పరిస్థితిని గురించి ప్రబోధించి, వారి సహకార సహాయాలను పొందారు. ఈ సందర్భంలో ఎనలేని కృషిచేసిన జిల్లా కలెక్టర్లకు, యితర అధికారులకు, శాసన సభ్యులకు, జిల్లా పరిషత్తుల, పంచాయతీ సమితుల అధ్యక్షులకు, ప్రజా ప్రతినిధులకు, సాంఘిక కార్యకర్తలకు నా కృతజ్ఞతను తెలుపుతున్నాను. ఈ అత్యవసర పరిస్థితిలో పారిశ్రామిక రంగంలో శాంతిని వెంపొందించి, ఉత్పత్తి నధికంచేసి, ఆవిధంగా దేశరక్షణకృషికి తోడ్పడుతూ, దేశరక్షణనిధికి ధారాళంగా విరాళాలనిస్తూ, తమ దేశభక్తిని ప్రకటిస్తున్న శ్రామిక వర్గాల వారందరికీ నా అభినందనలు.

దేశం కోసం వీరోచితంగా మన జవాన్ల సంకల్ప బలాన్ని స్థిరపరచి, పటిష్ఠం చేయటం అత్యవసరం. అందుకని ప్రభుత్వం జవాన్ల, వారికుటుంబాల సంక్షేమానికై ఎన్నో కార్యక్రమాలను రూపొందించింది. 1962 డిసెంబరులోనే ప్రభుత్వం ఈ విధంగా ఉత్తర్వులను జారీచేసింది—

(అ) ప్రభుత్వ అధీనంలో ఉండి, ఇంకా ఎవరికీ కేటాయించ బడని బంజరు భూములను పోరాట విరమణ తర్వాత వచ్చే సైనికు లకు గాను ప్రత్యేకించి వుంచాలి.

(ఆ) పోరాటంలో పాల్గొంటున్నట్టి, లేదా సరిహద్దుల వద్ద నియమింప బడినట్టి రక్షణ సిబ్బంది ఉద్యోగుల పిల్లలకు, ఈ అత్యవసర పరి స్థితి సందర్భంలో వికలాంగులైన లేదా మరణించిన వారి పిల్ల లకు పాఠశాలలో జీతాలను విధించ కూడదు.

(ఇ) దేశ రక్షణ సిబ్బంది ఉద్యోగుల భార్యలకు, భర్తలు మరణించిన భార్యలకు ఉద్యోగ సదుపాయ కేంద్రాల ద్వారా ఏర్పాటయ్యే ఉద్యోగాల విషయంలో ప్రాధాన్యం చూపాలి.

విద్యా, వైద్య, తదితర శాఖలు కూడా జవాన్లకు, వారి కుటుంబాలకు ఇంకా ఎన్నో సౌకర్యాలను మంజూరు చేసినాయి.

ఇక ధరల నదుపులో పెట్టుటకు, ఆహార ధాన్యాలను, తదితర ప్రధాన వస్తువులను వినియోగ దార్లకు సరస ధరకు సమంగా పంపకం చేసే విషయమై ప్రభుత్వం ఒక ముఖ్య కార్యక్రమాన్ని తలపెట్టింది. అదే, సహకార వినియోగ దార్ల స్టోర్సును ఏర్పాటు చేయటం, ప్రయోగాత్మక పద్ధతి మీద అన్ని జిల్లాల ప్రధాన నగరాలలోనూ, విజయవాడలోనూ నిర్దిష్ట జీతాలున్న ప్రభుత్వ ఉద్యో గులకు గాను ఈ స్టోర్సు ఏర్పాటుచేయబడినాయి. ఈ పథకం జయప్రదం అయ్యేం దుకు గాను, ప్రభుత్వం ఈ సంస్థలకు వాటా ధనం కింద తగినంత ఆర్థిక సహా యాన్ని సమకూరుస్తుంది. అలాగే నిత్య వ్యవహారాలకు కావలసిన పెట్టుబడిని, ప్రభుత్వ హామీపై స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ద్వారా ఋణాలను, తగినంత నిర్వాహక సిబ్బందిని, అన్నింటి కన్న ముఖ్యం, ప్రభుత్వ ఉద్యోగులకు కొనుగోలు పరపతికి గాను "ట్రేడ్ డిపాజిట్ల"కై అడ్వాన్సులను ప్రభుత్వం సమకూరుస్తోంది. ఈ సంస్థలురిజిష్టరుచేయబడినాయి. పని చేయటంకూడ ప్రారంభించాయి. క్రమేణ వీటిని యింకా కొన్ని కేంద్రాలలో కూడా ఏర్పాటు చేయాలని వుంది. అయితే ఈ పథకానికి రెండేళ్ల కాలానికి రూ. 32.80 లక్షల వ్యయం కావాలి— స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు రూ. 56 లక్షలదాకా ఇవ్వవలసిన హామీ కాక.

ఇక ప్రజల సౌకర్యం కోసం కూడా ప్రభుత్వం మరొకపథకాన్ని మంజూరు చేసింది. ఈ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం సూచించింది. దీని ప్రకారం, 50,000 లకు మించిన జనాభా ఉన్న పెద్ద నగరాలలో, బస్తీలలో వినియోగదార్ల స్టోర్సు ఏర్పాటు చేయబడుతాయి. ప్రస్తుత సంవత్సరంలో అయిదు బస్తీలలో ఈ పథకం అమలు జరుపబడుతోంది. 1963—64 లో మరొక 11 బస్తీలలో ప్రవేశపెట్ట బడుతుంది. 1962—63 లో ఇందుకు అయ్యే రూ. 18.77 లక్షలను 1963-64 లో అయ్యే రూ. 52.51 లక్షలను కేంద్ర ప్రభుత్వం భరిస్తుంది.

ధరలను అదుపులో పెట్టేందుకు, దేశంలోని తరుగు ప్రాంతాలకు సహాయ పడటానికి తగినంతగా ఆహార ధాన్యాలను నిలవచేయాలని కేంద్ర ప్రభుత్వం నిశ్చయించింది కేంద్ర ప్రభుత్వపు సూచనపై. రాష్ట్ర ప్రభుత్వం 1963 లో 2 1/2 లక్షల టన్నుల బియ్యాన్ని ప్రోగుచేయటానికై పూనుకున్నది. ఇందుకు తగిన మొత్తాన్ని కేంద్ర ప్రభుత్వం సమకూరుస్తుంది. ఈ విధానాన్ని స్వచ్ఛంద-నిర్బంధ పద్ధతి ప్రకారం తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణా, గుంటూరు, నెల్లూరు, నిజామాబాద్, వరంగల్ జిల్లాలో కూడా అమలు జరపాలని వుంది.

కేంద్ర ప్రభుత్వ విధానాన్ని అనుసరించి, రాష్ట్ర ప్రభుత్వం ఖర్చులో పొదుపుకుగాను ఖచ్చిత విధానాలను అనుసరిస్తోంది. పెద్దపెద్ద కట్టడాలపై ఖర్చు ఉండదు. అలాగే ప్రభుత్వ ఆఫీసులలో స్టేషనరీ వగైరా విషయాలలో దుబారా నివారించ బడుతుంది సిబ్బంది బదిలీలు తగ్గించబడుతాయి. అధికారపరంగా జరిగే వినోద కార్యక్రమాల ఖర్చు కూడా తగ్గించబడుతుంది. అలాగే కట్టడాల నిర్వహణ వగైరా విషయాలలో కూడా, రూ. 1 1/2 కోట్లు ఖర్చు కాగలదని అంచనా వేయబడిన సెక్రటేరియేట్ భవన నిర్మాణము కూడా వాయిదా వేయబడినది. ఈ అత్యవసర పరిస్థితి సమయంలో, యుద్ధ కృషితో ప్రత్యక్షసంబంధం లేని కొత్త ఉద్యోగాలపై ప్రభుత్వం ఇంచుమించు నిషేధాన్నే నిర్దేశించింది. చేతనైనంత వరకు ఇప్పటి ఉద్యోగాల విషయంలో కూడా ఖర్చు తగ్గించాలనే ఉద్దేశం. 1963—64 లో అన్ని శాఖలకు సంబంధించిన కంటింజెన్సీలు, ప్రయాణపు అల వెన్సులకు వర్తించే బడ్జెట్ కేటాయింపులో 10 శాతం మినహాయింపును అమలు జరపాలని ఉద్దేశించ బడింది. ఈచర్యలన్నిటి ఫలితంగా, ప్రభుత్వ ఖర్చులో సుమారు కోటి రూపాయలు పొదుపు కావచ్చునని అనుకొంటున్నాం.

ముగింపు

మన ఆర్థిక పరిస్థితికి, క్రియారంగంలో మనం సాధించిన విజయాలకు, మన ఆశయాలకు, జాతీయ అత్యవసర పరిస్థితిలో మూడవ పంచవర్ష ప్రణాళిక ఆర్థిక వనరులకు సంబంధించినట్టి పూర్తి చిత్రాన్ని మీకు ద్యోతకం చేయటానికి ప్రయత్నించాను. ఇప్పుడు ప్రణాళికను యుద్ధ కృషితో ఏకం చేయటం జరిగింది. కాబట్టి ప్రణాళికను అమలు జరపట మనేది మన దేశ శక్తికి నిదర్శనమన్న మాట. దేశ రక్షణ అవసరాలకే అగ్రస్థానం అనుకోండి. మరి పౌరుల అవసరాలు ఈ దేశరక్షణ అవసరాలకు లోబడి వుండాలి. మనం ఏక దీక్షతో నిలబడి, దేశ రక్షణ కృషి పూర్తిగా జయప్రదం అయ్యేట్టు చూడాలి. మన అవసరాలను తగ్గించుకోవాలి. 1940 లో జర్మనీతో యుద్ధంలో చిక్కుకున్న యునైటెడ్ కింగ్డమ్ పరిస్థితిలోనే వుంది మన దేశం కూడా యిప్పుడు. మామూలు సమయాల్లో అత్యంత భారమని పించే బాధ్యతలకు ఇలాంటప్పుడు ప్రజలు పూనుకొనక తప్పదు. యుద్ధ కృషిలో దేశం ఎలా పాల్గొనవలసిందీ ప్రఖ్యాత బ్రిటిష్ ఆర్థిక శాస్త్రివేత్త అయిన జాన్ మేనార్డ్ కేన్స్ ఇలా చెప్పాడు:

> "శాంతి కాలంలో రొట్టె (వినియోగ ఖర్చు) పరిమాణం చేసే పనిపై ఆధారపడి వుంటుంది. కాని యుద్ధ కాలంలో మాత్రం రొట్టె పరిమాణం ఖచ్చితంగా పరిమితమై వుంటుంది. మనం ఇంకెక్కువగా కృషి చేయటం, ఇంకా బాగా పోరాడటం కోసం గాని, ఇంకెక్కువగా అనుభవించటానికి కాదు. కాబట్టి మన మామూలు వినియోగం తగ్గాలి"

ఈ సందర్భంలో ఈ ఉదాహరణ మన విషయంలో ఎంతో ఉచితంగా ఉందని నాకు తోస్తోంది. ఎందుకంటె యుద్ధ కృషితో జతపరచ బడిన మన ప్రణాళిక పరిమాణం మాత్రం ఖచ్చితంగా నిర్దిష్టమైనట్టిది. మనం మన క్రియా శక్తి ద్వారా, త్యాగశీలం ద్వారా ప్రణాళిక లక్ష్యాలను సిద్ధించుకోవాలి. ఈ నాడు త్యాగానికి పరిమితి అంటూలేదు. ఎందుకంటే ప్రజాస్వామ్యం, శాంతి యుత సహజీవనం, ఇవే కాదు, నీతి నియమాలు లేని ద్రోహబుద్ధికల శత్రువువలన మన స్వాతంత్ర్యము, మన జీవన విధానము ముప్పుకు గురికానున్నవి. దేశరక్షణ

కృషిలో పాల్గొనటం అంటే, మన ఉనికినే, మన స్వాతంత్ర్యాన్నే కాపాడుకొనటం అన్న మాట. ఎందుకంటే దేశమే నిర్జీవమైతే ఇక జీవించే దెవరు ? అలాకాక దేశమే అమరంగా ఉంటే, మరణించేదెవ్వరు ? పరమేశ్వరుడు మనకు తోడ్పడుగాక.

జై హింద్ :

[The House then adjourned till Half Past Eight of the clock on Monday, the 25th the February, 1963.]

APPENDIX

Speech of Sri K. Brahmananda Reddy, Finance Minister, presenting the Budget for 1963—64 to the Andhra Pradesh Legislature on the 20th February, 1963.

Sir,

I beg leave to present the Budget of the State of Andhra Prades- for the year 1963-64.

As the hon. Members are aware, the Budget every year has to be prepared against the economic background of the country as well as of the State. The economic conditions in the country, which were already difficult since the beginning of the Third Five-Year Plan, have been rendered more acute due to the declaration of National Emergency consequent upon the wanton and perfidious attack on our sacred soil by a treacherous neighbour. Already the Nation was faced with difficulties about foreign exchange and other bottlenecks in the three main spheres of activities, *viz.*, power, irrigation and transport, in fulfilling the targets laid out for the Third Five-Year Plan. With the declaration of Emergency, the entire national economy besides fulfilling the targets prescribed under the Third Five-Year Plan, has to be geared up to war footing and the country has to take up the challenge of further sacrifices and efforts for meeting the defence requirements. The Central and the State Plans have accordingly been reviewed carefully and reorientated in order to intensify the programmes and activities which have a direct bearing on the national economy and defence, and to curtail or slow dowc other activities which are not of such a pressing nature.

